

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 04-03-2026 పేజీలు: 19


## అంగరంగ వైభవంగా అప్పన్న డోలోత్సవం

- భక్తకోటి పరవశం

2వ పేజీలో







## విశాఖలో ఉత్సాహంగా హోలీ సంబరాలు



2వ పేజీలో



# సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఆపరేషన్ పనులు మరింత వేగవంతం చెయ్యాలి

2 లో

● రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో కీలక భేటి ● రైల్ భవన్ లో సుదీర్ఘం భేటి. కీలక ప్రాజెక్టులకు అంకురార్పణ ● శ్రీకాకుళం నుండి సికింద్రాబాద్, తిరుపతిలకు నూతన సర్వీసుల అవసరాన్ని వివరించిన రామ్మోహన్ నాయుడు ● శ్రీకాకుళంలో పలు స్టేషన్ల అభివృద్ధిపై హామీ తీసుకున్న రామ్మోహన్ నాయుడు



# అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు..

- ➢ అంగన్వాడీ వర్కర్లకు కూటమి మొండి చెయ్యి
- ➢ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సిందే
- ➢ అంగన్వాడీ లకు న్యాయం చేయకుండా మీడియాలో గొప్పలు చెపద్దు..
- ➢ ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం ఉద్ధృతం చేస్తాం

6వ పేజీలో



## కేతుగ్రస్త చంద్రగ్రహణం కారణంగా ఆలయం మూసివేత



2వ పేజీలో

## ఋషికొండ రోడ్డులో ప్రైవేటు బస్సు దగ్ధం..

- షార్ట్ సర్క్యూట్ తో భారీగా మంటలు - మంటలను గుర్తించి డ్రైవర్ అప్రమత్తం



2వ పేజీలో

# సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఆపరేషన్ పనులు మరింత వేగవంతం చెయ్యాలి

**విశాఖపట్నం, మార్చి 3, మేజర్‌న్యూస్:** సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పనులు మరింత వేగవంతం చెయ్యాలని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. శ్రీకాకుళం జిల్లాలో పలు కీలక ప్రాజెక్టులతో పాటు ఆంధ్రప్రదేశ్ లో వివిధ సర్వీసులకు సంబంధించి ఈ సందర్భంగా కీలకంగా చర్చించారు. మంగళవారం నాడు న్యూ డిల్లి లోని రైల్ భవన్ ను సందర్శించిన రామ్మోహన్ నాయుడు.. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో కలసి.. రైల్వే ఆపరేషన్ కంట్రోల్ రూమ్ ఆపరేషన్ ను పరిశీలించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ కు చెందిన కీలక ప్రాజెక్టుల పురోగతికి సంబంధించి ఈ భేటిలో కీలక చర్చ జరిగింది. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఆపరేషనల్ పనులను మరింత వేగవంతం చెయ్యాలని ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ ను రామ్మోహన్ నాయుడు కోరారు. ప్రస్తుత స్థితిని కూడా అశ్విని వైష్ణవ్ వివరించారు. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి కూడా పలు రైళ్లకు, రైల్వే స్టేషన్ల కు సంబంధించి కీలక చర్చలు జరిగాయి. శ్రీకాకుళం నుండి విజయనగరం మీదుగా సికింద్రాబాద్ చేరేవిధంగా నూతన సర్వీసును ఏర్పాటు చెయ్యాలని ప్రధానంగా రామ్మోహన్ నాయుడు కోరారు. ఇది జిల్లాకు అత్యంత అవసరంగా మారిందని, జిల్లా కనెక్టివిటిని మరింత పెంచుతుందని సర్వీసు ఆవశ్యకతను వివరించారు. వీటితో పాటు.. శ్రీకాకుళం జిల్లాలో కనెక్టివిటీ మరియు రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై పలు ప్రాజెక్టులను రైల్వే శాఖా మంత్రి ఎదుట రామ్మోహన్ నాయుడు ఉంచారు. ఇందులో ప్రధానంగా శ్రీకాకుళం నుండి సికింద్రాబాద్ మరియు తిరుపతికి నేరుగా నూతన సర్వీసుల ఏర్పాటు, మందస రోడ్, పాతపట్నం, హరిశ్చంద్రపురం స్టేషన్లలో కీలక రైళ్లకు సంబంధించి హాల్టుల ఏర్పాటు, కామేశ్వరిపేట హాల్ట్ స్టేషన్ అభివృద్ధి గురించి ప్రధానంగా చర్చించారు. ఇందులో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హరిశ్చంద్రపురం స్టేషన్‌ను లాజిస్టిక్స్ హబ్‌గా అప్‌గ్రేడ్ చేయడంపై దృష్టి సారించాలని కోరారు. తద్వారా అన్ని రకాలుగా కూడా ఉపయుక్తంగా హరిశ్చంద్రపురం స్టేషన్ మారనుందని అన్నారు. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాలో కొత్త రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిల ఏర్పాటు గురించి పలు ప్రాజెక్టులను రైల్వే మంత్రికి వివరించారు. మౌలిక వసతుల విస్తరణ గురించి కూడా భేటిలో ప్రధానంగా తీసువచ్చారు. కంట్రోల్ రూమ్ విభాగాన్ని సందర్శించే సమయంలో కొత్తవలస పలాస సెక్షన్ల మధ్య ట్రైన్ ఆపరేషన్ల వివరాలను రామ్మోహన్ నాయుడుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మరింత విపులంగా వివరించారు. గుజరాత్ లో నూతనంగా నిర్మితం అవుతున్న దోహాలేరా గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయంకు రైల్వే లాజిస్టిక్ రవాణాను అనుసంధానం చెయ్యడం పై కూడా ఈ భేటిలో ప్రధానంగా చర్చించారు. రైల్వే తో విమానయాన లాజిస్టిక్స్ రవాణాను అనుసంధానం చెయ్యడం ప్రస్తుతం అత్యంత అవసరమని ఇరువురు మంత్రులు స్పష్టం చేశారు. ప్రధాని మోది వికసిత్ భారత్ లక్ష్యాలను వేగంగా చేరడం కోసం భవిష్యత్ లో విస్తరించబోయే ప్రాజెక్టులలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్-రైల్ కనెక్టివిటీపై ప్రధానంగా దృష్టి సారించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రెండు మంత్రిత్వ శాఖల నుండి సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఋషికొండ రోడ్డులో ప్రైవేటు బస్సు దగ్ధం..

**– షార్ట్ సర్క్యూట్ తో భారీగా మంటలు – మంటలను గుర్తించి డ్రైవర్ అప్రమత్తం**



**మధురవాడ, మార్చి 3, మేజర్‌న్యూస్:** విశాఖ ఋషికొండ బీచ్ రోడ్డు లో మంగళవారం ఉదయం భారీ ప్రమాదం తృటిలో తప్పింది. ఓ ప్రైవేటు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అయితే ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రాణనష్టం తప్పింది. నగరంలోని గవర్నర్ బంగ్లా ప్రాంతం నుంచి భీమిలిలోని ఓ ప్రైవేటు పాఠశాలకు వెళ్లేందుకు ఉదయం సుమారు 6 గంటల సమయంలో బస్సు బయలుదేరింది. ఋషికొండ సమీపానికి చేరుకోగానే ఇంజిన్ భాగం నుంచి దట్టమైన పొగలు వస్తున్నట్లు డ్రైవర్ రాజేష్ గమనించారు. వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కకు నిలిపి దిగిపోయారు. క్షణాల్లోనే మంటలు వేగంగా వ్యాపించి బస్సు మొత్తాన్ని ఆవరించాయి. చూస్తుండగానే అగ్నిజ్వాలలు ఎగిసిపడుతూ బస్సు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ అప్రమత్తతతోనే పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఉదయం సమయం కావడంతో రోడ్డుపై వాహన రాకపోకలు తక్కువగా ఉండటం కూడా ప్రమాద తీవ్రతను తగ్గించిందని తెలిపారు.

# కేతుగ్రస్త చంద్రగ్రహణం కారణంగా ఆలయం మూసివేత



**అనకాపల్లి, మార్చి 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తం గా వేంచేసియున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి అనుబంద దేవాలయమైన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం కేతుగ్రస్త చంద్రగ్రహణం కారణంగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసివేయడం జరిగింది. స్వామివారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవములు ఉన్నప్పటికీ చంద్రగ్రహణ కారణంగా మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసివేసి తిరిగి రాత్రి 8 గంటలకు తెరవడం జరుగుతుందని ప్రధానార్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు చెప్పారు. ఆలయం తెరిచిన తర్వాత శుద్ధి పుణ్యాహవాచన కార్యక్రమం నిర్వహించి తర్వాత వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా డోలా ఉత్సవము / (అద్దపు సేవ) అనంతరము రథోత్సవము చోర సంవాదము తదుపరి ఆలయంలో లక్ష్మీ సంవాదం నిత్య సేవా కాలములు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

# అంగరంగ వైభవంగా అప్పన్న డోలోత్సవం

**– భక్తకోటి పరవశం**



**విశాఖపట్నం, మార్చి 3, మేజర్‌న్యూస్:** ఫాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం సింహాచలం కొండపై వెలసిన శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో డోలోత్సవం వసంతోత్సవం గ్రామ తిరువీధి ఉత్సవం కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే డోలోత్సవాన్ని ఈ సంవత్సరం కూడా ఆలయ ఈవో జె. వెంకటరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తి ప్రతినిధి గోవిందరాజు స్వామి వారికి సర్వాలంకరణలతో శోభాయమానంగా అలంకరణ నిర్వహించారు. ఉదయం సుమారు 4.00 గంటలకు మెట్ల మార్గం ద్వారా స్వామివారిని నాదస్వర వేదమంత్రాల నడుమ కొండ దిగువకు తీసుకువచ్చి, పుష్కరిణి సత్రంలోని ఉద్యానవన మండపంలో డోలోత్సవం, వసంతోత్సవం తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. తొలి పావంచ వద్ద ఆలయ ఈవో, డీఈఓ, సహాయ కార్యనిర్వహణాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు స్వామివారినీ దర్శించుకుని ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారు తన సహోదరి ఆలయమైన పైడితల్లి అమ్మవారి ఆలయం, సింహాచలంకు విచ్చేసి గ్రామ సంప్రదాయం ప్రకారం స్వామివారి కి విశ్వక్సేన ఆరాధన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ సారాంశాన్ని స్థానాచార్యులు శ్రీ టి.పీ. రాజగోపాలాచార్యులు భక్తులకు వివరించారు భక్తులకు వడపప్పు, పానకం, తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది. స్వామివారి నిశ్చితార్థ ఘట్టం ఖరారు కావడంతో భక్తులు పరస్పరం రంగులు చల్లుకొని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. గ్రామంలో స్వామివారి తిరువీధి మరియు శోభాయాత్ర మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య కన్నుల పండువగా సాగాయి. ఆలయ అర్చక వర్గాలు ఉత్సవాలను కళ్లకు కట్టినట్లుగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొంది పరవశించారు. అనంతరం స్వామివారు సుమారు 8.00 గంటలకు తిరిగి సింహగిరికి చేరుకున్నారు. నేడు ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా గ్రస్తోదయ చంద్రగ్రహణం ఉన్నందున ఆగమశాస్త్ర నియమాల ప్రకారం విధివిధానాలు పాటించారు. ఉదయం 6.00 గంటల నుండి గ్రామ తిరువీధి ఉత్సవం నిర్వహించి, ప్రధాన మూడు వీధులలో శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ఉదయం 8.00 గంటలకు ఆలయ కవాట బంధనం (ద్వారాల మూసివేత) నిర్వహించారు. ఈ రోజు సుప్రభాత సేవతో సహా అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయబడ్డాయి. ఈ డోలోత్సవాన్ని స్థానికులు భక్తితో "బొట్టె నడుగు పున్నమి"గా పిలుచుకుంటారని ఆలయ స్థానాచార్యులు తెలియజేశారు నేటి కార్యక్రమాలలో ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై, ఈ పవిత్ర ఉత్సవాన్ని అత్యంత భక్తి భావంతో విజయవంతంగా నిర్వహించారు.

## విశాఖలో ఉత్సాహంగా హోలీ సంబరాలు

**విశాఖపట్నం, మార్చి 3, మేజర్‌న్యూస్:** రంగుల పండుగ హోలీ సందర్భంగా విశాఖపట్నం నగరం రంగుల హరివిల్లుగా మారింది. ఉదయం నుంచే యువత, చిన్నారులు, కుటుంబ సభ్యులు బీచ్ రోడ్, ఆర్‌కే బీచ్, రుషికొండ ప్రాంతాల్లో గులాల్ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. నగరంలోని పలు హోటళ్లు, రిసార్టులు మరియు ఈవెంట్ వేదికల్లో ప్రత్యేక హోలీ పార్టీలను నిర్వహించారు. డీజే మ్యూజిక్, రేన్ డ్యాన్స్, సాంప్రదాయ వంటకాలతో సందడి నెలకొంది. పర్యాటకులు కూడా స్థానికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. హోలీ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగర పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుని బీచ్ ప్రాంతాల్లో ప్రత్యేక పహారా ఏర్పాటు చేశారు. సామరస్యానికి ప్రతీకగా వివిధ వర్గాలకు చెందిన ప్రజలు కలిసి హోలీ సంబరాలు జరుపుకోవడం విశాఖ నగరంలో ఆనంద వాతావరణాన్ని నెలకొల్పింది.

# మహిళల భద్రతకే ప్రాధాన్యత





**- మహిళల రక్షణ కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు - అందుబాటులో శక్తి యాప్ - నిరంతర పెట్రోలింగ్ - సైబర్ నేరాలపై అవగాహన - పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక భద్రతా చర్యలు - విశాఖ పోలీసులకు అభినందనలు - సిపి చర్యలకు ప్రశంసలు**

**- కమిషనరేట్ చరిత్రలో తొలి సిపి గా మార్క్..!**

**క్రైం బ్యూరో, మేజర్‌న్యూస్:** చాలా సంవత్సరాల తర్వాత విశాఖలో ఒక పోలీస్ కమిషనర్ ను గొప్ప అధికారిగా ప్రశంసిస్తూ ఉండటం జరుగుతుంది. ఇంతకుముందు చాలా మంది విశాఖకు సీపీలుగా వచ్చారు వెళ్లారు. వాళ్లు కూడా సమర్థవంతంగా పనిచేసి మంచి అధికారులుగా గుర్తింపు పొందారు. కానీ ప్రస్తుతం విశాఖ నగర పోలీస్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాత్రం ఇతర అధికారుల కంటే ఒక మెట్టు పైనే ఉన్నారు. విశాఖ ప్రజల అభిమానంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అభినందనలు కూడా అందుకుంటున్నారు. నిక్కచ్చిగా పనిచేస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఆయన పదవీ బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి విశాఖలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇచ్చారు. అంతకంటే ముఖ్యంగా మహిళల భద్రత, రక్షణ కోసం పలు చర్యలు చేపట్టారు. తాను ఇక్కడ పని చేసినంత కాలం విశాఖలో మహిళలకు ఎటువంటి అన్యాయం జరగకూడదని, వారి భద్రత ప్రధానమని భావించి, ఎన్నో చర్యలకు ఉపక్రమించారు. మహిళా పక్షపాతిగా గుర్తింపు పొందారు. మహిళలు కన్నీళ్లు పెట్టడం తాను భరించలేనని, ఒక అధికారిగా కాకుండా, వారికి ఒక సోదరుడుగా పని చేయడానికి తాను ఇష్టపడతానని ఆయన ఎప్పుడూ చెబుతూ ఉంటారు. వృత్తిపరంగా తాను ఎంత బిజీగా ఉన్నప్పటికీ, రాజకీయంగా ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ, తాను అనుకున్న పనిని, చేయాల్సిన పనిని తప్పకుండా చేయడంలో ఆయన ఎప్పుడు ముందుంటారు. అందుకే ఆయనంటే విశాఖలో ఉన్న మహిళలకు అంత అభిమానం. మహిళలకు మాత్రమే కాదు విశాఖ ప్రజలకు కూడా ఆయన అంటే ఒక ప్రత్యేకమైన గౌరవం. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ప్రజలకు మంచి చేయాలని, వాళ్లకు సత్వరమే న్యాయం అందించాలని, ప్రజలకు నేరుగా తన ఫోన్ నెంబరు ఇచ్చిన ఘనత ఆయనది. చాలామంది బాధితులు ఆయన ఫోన్ నెంబర్ కి నేరుగా ఫోన్ చేయడం లేదా వాట్సాప్ కు మెసేజ్ ద్వారా ఫిర్యాదులు చేయడం జరుగుతూ ఉంది. ఇలా ఆయన నేరుగా ఫిర్యాదులు చేసిన వాళ్ళలో ఎక్కువగా మహిళలే ఉండటం విశేషం. మహిళలకు తక్షణమే సహాయం అందించేందుకు, వారికి రక్షణ కల్పించే ఉద్దేశంతోనే తన ఫోన్ నెంబర్ కు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉంచారని బహిరంగంగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది కూడా నిజం కావచ్చు. ఒక డాక్టర్ గా పనిచేసి ఎంతోమందికి వైద్య సేవలు అందించిన ఆయన అనంతరం ఒక పోలీస్ అధికారిగా ప్రస్థానం ప్రారంభించిన వృత్తిపరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, సమస్యలను సమర్థవంతంగా ఢీకొంటూ, విజేతగా నిలుస్తూ వస్తున్నారు. ఆయన ఎక్కడ పని చేసినా ఆ ప్రాంత ప్రజలకు ఆయన ఒక కుటుంబ సభ్యుడిగా మారిపోతారు. సహ ఉద్యోగులకు ఆదర్శవంతమైన అధికారిగా మారిపోతారు. అదే ఆయనలో ఉన్న ప్రత్యేకత. ఆయన ప్రతిదీ పాజిటివ్ గా ఆలోచిస్తారు. పాజిటివ్ గా మాట్లాడుతారు. పాజిటివ్ గా పని చేస్తారు. ఆయన ఏనాడు కూడా చిన్న ప్రతి విషయానికి ఆవేశంగా మాట్లాడటం కానీ, కోపంగా మాట్లాడటం కానీ ఎప్పుడు జరగలేదు. ఆయన జీవితంలో ఎన్నో ఆటుపోట్లను చూశారు. ఆయనకి ఎంత తెలిసినా, నిత్య విద్యార్థిగానే ఉంటూ, తనకి తెలిసింది కొంతైనా, తెలుసుకోవాల్సింది చాలా ఉంది అంటూ బాహాటంగా గొప్పగా చెప్పే వ్యక్తి. ఆయన మంచి వ్యక్తిత్వంతో అజాతశత్రువుగా అందరి చేత కొనియాడ బడుతున్నారు. ఆయన విశాఖ వచ్చిన తర్వాత విశాఖలో పెరుగుతున్న నేరాలను నియంత్రించేందుకు చాలా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా మహిళల కేసులకు సంబంధించి ఎటువంటి జాప్యం లేకుండా ఆ కేసులు త్వరగతిన పరిష్కారం అయ్యేలా ఆయన చాలా చర్యలు తీసుకున్నారు. విద్యా సంస్థల వద్ద విద్యార్థినిలకు పోకిరిల నుంచి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పోలీస్ నిఘా కూడా ఏర్పాటు చేశారు. ఉద్యోగినులకు ఆకతాయిల నుంచి ఎలాంటి సమస్యలు లేకుండా తగు చర్యలు చేపట్టారు. ఈ మహిళ అయినా లేదా యువతి అయినా ఏ సమస్యతో పోలీసులను ఆశ్రయించిన వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని అన్ని పోలీస్ స్టేషన్ లకు ఆయన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆయన చేపడుతున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. అంతేకాకుండా కుటుంబ సభ్యులకు నిరాధారంగా గురైన తల్లిదండ్రులు ముఖ్యంగా మహిళలను గుర్తించి వారిని షెల్టర్లలో పెట్టి ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలు కనుగొంటూ వారి కుటుంబ వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులను పిలిపించి వృద్ధ మహిళలను అప్పగించడం జరుగుతుంది. అదేవిధంగా ట్రాన్స్ జెండర్స్ ను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, సమాజంలో వారు గౌరవ పదంగా బ్రతికేందుకు ఆయన ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు. అలాగే పేద మహిళలకు, గర్భిణీలకు మానవత్వంతో స్పందించి పలు సేవలను అందిస్తున్నారు. నారీ 2025 నివేదిక ప్రకారం, దేశంలో మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా విశాఖపట్నం ప్రథమ స్థానంలో నిలిచింది అంటే దానికి కారణం డాక్టర్ శంఖబ్రత బాగ్చి అని చెప్పవచ్చు. 31 నగరాల్లో జరిగిన సర్వేలో, విశాఖ 72.7 శాతం భద్రతా స్కోరుతో జాతీయ సగటు (64.6శాతం) కంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. షీ టీమ్స్, సీసీటీవీ నిఘా, చురుకైన పోలీసు యంత్రాంగం ఈ ఘనతకు ప్రధాన కారణంగా అభివర్ణిస్తున్నారు. నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ విడుదల చేసిన నివేదిక ప్రకారం విశాఖపట్నం, కోహిమా, భువనేశ్వర్‌లతో పాటు అగ్రస్థానంలో ఉంది. విశాఖ 72.7శాతం సమగ్ర భద్రతా స్కోరును సాధించింది. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో సమర్థవంతమైన పోలీసింగ్, డ్రోన్ సర్వేలెన్స్, షీ టీమ్స్, శక్తి యాప్ వంటి సాంకేతికత వాడకం మహిళలకు భరోసా కల్పిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు. 2025 నివేదికల ప్రకారం విశాఖ దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. 24/7 అందుబాటులో ఉండేలా చర్యలు, శక్తీ యాప్, పెట్రోలింగ్ పెంపు, సైబర్ భద్రతపై అవగాహన ద్వారా నేరాలను 11.78 శాతం తగ్గించినట్లు సిపి వెల్లడించారు. న్యాయం కోసం మహిళలు నేరుగా సిపిని ఆశ్రయించవచ్చని, అర్ధరాత్రి వరకు ఆఫీసులో అందుబాటులో ఉంటామని డా. శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. రక్షణ కోసం 24/7 పనిచేసే ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు (181), శక్తి యాప్ వంటివి అందుబాటులో ఉన్నాయన్నారు. నిరంతర పెట్రోలింగ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు, పాఠశాలలు,కళాశాలల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నేర రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# మహిళా సంఘంలో సభ్యులుగా చేరాలి

**- హక్కుల రక్షణకై ఐద్వా పిలుపు**



**పెద గంట్యాడ, మేజర్‌న్యూస్:** సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కావాలంటే సంఘటిత శక్తి అవసరమని, మహిళల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ (ఐద్వా)లో సభ్యులుగా చేరి సంఘ బలం పెంచుకోవాలని ఐద్వా నాయకులు పిలుపునిచ్చారు. వివిధ జోన్ పరిధిలోని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆర్.ఎన్. మాధవి, జోన్ కార్యదర్శి ఆర్. వరలక్ష్మి మాట్లాడారు. మహిళల హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం కోసం ఐద్వా నిరంతరం ఉద్యమిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు, పిల్లల పాఠశాల ఫీజులు భరించలేని స్థితి ఏర్పడిందని వాపోయారు. మహిళలు ఉపాధి చేసుకున్నా కుటుంబ అవసరాలు తీరడం లేదని తెలిపారు. మద్యానికి బానిసలైన పురుషుల వల్ల కుటుంబాల్లో వేధింపులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది సొంత ఇళ్లు లేక ఇరుకైన గదుల్లో కష్టజీవితం గడుపుతున్నామని వివరించారు. ధరలు తగ్గించాలని, మద్యం మరియు మత్తు పదార్థాలను నిషేధించాలని, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పేదలకు గృహాలు ఇవ్వాలని, మహిళలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఐద్వాకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఎం. అన్నపూర్ణ, కె. సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# పెదగంట్యాడలో హోలీ సందడి..

**- రంగుల హరివిల్లు మధ్య యువత కేరింతలు**

**పెదగంట్యాడ, మేజర్‌న్యూస్:** పెదగంట్యాడ ప్రాంతం హోలీ పండుగ సందర్భంగా రంగుల హరివిల్లుగా మారింది. ఉదయం నుంచే యువత, చిన్నారులు, కుటుంబాలు రంగులతో వీధుల్లోకి వచ్చి ఆనందోత్సాహాలతో సందడి చేశారు. వీధి వీధి రంగుల మయంగా మారగా, ఎక్కడ చూసినా నవ్వులు, కేరింతలు వినిపించాయి. స్నేహితులు ఒకరికి ఒకరు రంగులు రాసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. పలుచోట్ల యువత గుంపులు ఏర్పడి డప్పుల మోతకు నృత్యాలు చేస్తూ పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. చిన్నారులు రంగు నీటితో ఆడుకుంటూ ఉత్సాహంగా గడిపారు. పెద్దలు కూడా యువతతో కలసి పండుగలో పాల్గొనడం విశేషం. స్థానికులు పరస్పరం స్వీట్లు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. మొత్తంగా పెదగంట్యాడలో హోలీ పండుగ ఆహ్లాదకర వాతావరణంలో, స్నేహభావం మరియు ఐక్యతను ప్రతిబింబిస్తూ ఘనంగా జరిగింది.




### సుమారు 2 కోట్ల 57లక్షల. 50,000 పలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేసిన కొణతాల...




**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 3, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం అనకాపల్లి మండలం సుమారు 2 కోట్ల 57లక్షల. 50,000 రూపాయలతో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సారథ్యంలో మాజీ శాసనసభ్యులు ఏపీ యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ లు మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మామిడిపాలెం గ్రామంలో 1 కోటి 47.లక్షల 50,000 రూపాయలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష నిధులతో నూతన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ గ్రామపంచాయతీ నిధులు నూతన సచివాలయం, ఎస్సీ కాలనీలో పార్కు ప్రారంభోత్సవం చేశారు. తగరంపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ తగరంపూడి ఉత్తమ గ్రామ పంచాయతీ అభివృద్ధి నిధులు 1 కోటి 10 లక్షలు రూపాయలతో పలు అభివృద్ధి పనుల్లో భాగంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు భూమి పూజ మరియు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ , మండల టిడిపి అధ్యక్షులు కర్రి బాబి, ప్రభుత్వ అధికారులు, స్కూల్ ఉపాధ్యాయులు, సచివాలయం ఉద్యోగులు, మండలం కూటమి నాయకులు పాల్గొన్నారు.

### గంజాయి అక్రమ రవాణా పై రూరల్ పోలీసులు డ్రోన్ కెమెరాలతో విస్తృత తనిఖీలు

**- మాదకద్రవ్యాలు అమ్మిన కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం - రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ**



**నర్సీపట్నం, మార్చి 3, మేజర్‌న్యూస్:** మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్. పి నర్సీపట్నం డి. ఎస్ పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు. నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ. ఎస్సై రాజారావు సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ రేవతమ్మ మాట్లాడుతూ నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ రూరల్ సర్కిల్ పరిధిలోని గంజాయి అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా నెల్లిమెట్ట, గబ్బడ మరియు రావణపల్లి, ఏటిగైరంపేట పరిసర ప్రాంతాల్లో నుండి వచ్చు పలుమార్గాలలో మరియు గంజాయి అక్రమ రవాణా చేయు ప్రత్యామ్నాయ మార్గాలు గురించి డ్రోన్ కెమెరా తో మెగా ఏర్పాటు చేసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఎవరైనా సరే అత్యాశకు పోయి మాదకద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు

## రైతు కంట కన్నీరు... రోడ్డుపై టమాటా పారబోత

**- గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ - దేవరాపల్లి మార్కెట్లో కిలో రూపాయి నుంచి రెండు రూపాయలు మాత్రమే - దళారుల హవాతో రైతులకు కష్టాలు - మార్కెట్లో నిరసన తెలిపిన రైతులు**



**దేవరాపల్లి, మార్చి 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లో పండించిన పంటకు కనీసం మద్దతు ధర లేక టమాటా రైతులు కంటతడి పెడుతున్నారు. టమాటాకు ధర లేకపోవడంతో రైతులు మంగళవారం రోడ్లపై టమాటాలు పారబోసి నిరసన వ్యక్తం చేశారు. మొన్న రైవాడ కాలువలో, నిన్న రోడ్లపై టమోటాలు పారబోసి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్లో కోల్డ్ స్టోరేజ్ నిర్మించకపోవడంతో దళారుల చెప్పిన ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఇక్కడ రైతుకు దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతుకు కన్నీరే మిగులుతుందన్నారు. పెట్టుబడి సొమ్ము రాలేదు సరి కదా కనీసం రవాణా చార్జీలు కూడా రాకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. దేవరపల్లి మార్కెట్లో 30 కేజీల కేటు టమాట కేవలం 30 రూపాయల నుంచి 50 రూపాయలు పలకడంతో కేజీకి రూపాయి కూడా గిట్టుబాటు కాకపోవడంతో రైతులు మన స్థాపన చెందుతున్నారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే రైతులతో కలిసి ఉద్యమాన్ని చేపడుతామని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు డి. వెంకన్న, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వరదపురెడ్డి లలితా నాయుడు, డాక్టర్ సింహాచలం నాయుడు, జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు కె.వి రమణ, చొక్కాకుల రమణ హెచ్చరించారు.

## వంద కోట్ల భూ స్కాంపై నోరుమెదపరేమి?

**- బాధ్యులపై చర్యలేవి? - దానమిచ్చిన భూమి జిరాయితీ ఎలా అయింది? - భూ స్కాం పై ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించాలి - వైసిపి జిల్లా అధ్యక్షుడు అమర్ నాథ్**

అనకాపల్లి, మార్చి 3, మేజర్ న్యూస్: పట్టణం నడిబొడ్డున సుమారు రూ. 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తులకు అన్యాక్రాంతమవుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత శోచనీయమని వైయస్సార్సీపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. స్థానిక రింగ్ రోడ్లో ఉన్న దేవాదాయ శాఖ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాధత్తం చేస్తున్న రెవెన్యూ అధికారుల తీరుపట్ల మాజీ మంత్రి గుడువాడ అమర్ నాథ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆక్రమిత స్థలం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని రింగ్ రోడ్ లో ఉన్న ఈ దేవాదాయ శాఖ భూమి విశాఖపట్నం శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయానికి సంక్రమించినదని తెలిపారు. రాష్ట్రానికి సంబంధించి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఈ భూమి ఉందని స్పష్టం చేశారు. అనకాపల్లి నడిబొడ్డున అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఈ భూమి ఉందని రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకే ఇక్కడ ఈ పాత్రికేయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లి రింగురోడ్డులో మార్కెట్ యార్డ్కు అనుకుని 100 అడుగుల రోడ్డు పక్కన ఈ భూమి ఉందని చెప్పారు. ప్రస్తుతం దీని విలువ 100 కోట్లకు పై మాటే అన్నారు. 1915వ సంవత్సరంలో అంటే సుమారు 111 సంవత్సరాల క్రితం విశాఖపట్నంకి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి అనుబంధంగా ఈ స్థలాన్ని దూరి కామమ్మ అనే మహిళ పేద బ్రాహ్మణుల భోజనశాల (అన్నదాత సత్రం) నిర్మాణానికి ఈ భూమిని డొనేట్ చేశారని తెలిపారు. కాగా 2 ఎకరాల 49 సెంట్లు భూమి ఇది అన్నారు. 1989లో అనకాపల్లిలో మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం దీంట్లో ఒక ఎకరా 38 సెంట్లు భూమిని ప్రభుత్వం తీసుకుందన్నారు. మిగిలిన 1 ఎకరా 11 సెంట్లు భూమి దేవాదాయశాఖ పర్యవేక్షణలో కౌలుదారుడి ఆధీనంలో ఉందని చెప్పారు. ప్రస్తుతం ఈ ఖరీదైన భూమిని కాజేయాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. దీనికి రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. 22- సీలో ఉన్న ఈ ఎండోమెంట్ భూమిని 22 ఏలోకి మార్పు చేసి కౌలుదారుడు పేరుతో జిల్లా కలెక్టర్ పాస్ పుస్తకాలు కూడా జారీ చేయటం విస్మయానికి గురి చేస్తోందన్నారు. సుమారు 100 కోట్ల రూపాయల విలువైన ఈ దేవాదాయశాఖ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్తం చేసేందుకు జిల్లా కలెక్టర్ నుంచి ఆర్డీవో, తాసిల్దార్, క్రింది స్థాయి రెవెన్యూ ఉద్యోగుల వరకు అందరి పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఈ భూ వ్యవహారం వెనుక ప్రధానమైన హోదాలో ఉన్న వ్యక్తుల పాత్ర ఉందని అమర్నాథ్ ఆరోపించారు. ఈ సంఘటనపై గత కొన్ని రోజులుగా వార్తా కథనాలు వెలువడుతున్న రెవెన్యూ అధికారులు గానీ, ఎండోమెంట్ అధికారులు గానీ స్పందించకపోవడం చూస్తుంటే దీని వెనుక పెద్ద గూడుపుఠాణి జరుగుతోందని అనుమానించాల్సి వస్తుందన్నారు. కాగా దేవాదాయ శాఖ ఆస్తులు పరిరక్షణకు, అనకాపల్లి నడిబొడ్డున ఉన్న ఈ దేవాదాయ శాఖ ఆస్తిని కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణమే స్పందించి దీనిపై సిబిఐ విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ అధికారులు బ్రోకర్లు, దొంగలతో జతకట్టి ప్రభుత్వ భూములు, దేవాదాయశాఖ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్తం చేస్తున్నారని ఆరోపించారు. అనకాపల్లి రింగ్ రోడ్ లో దేవాదాయ శాఖ అధీనంలో ఉన్న 100 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని పరులపరం చేసేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించడాన్ని వైయస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దీనిపై వైఎస్ఆర్సిపి న్యాయపోరాటం చేస్తుందని తెలిపారు. అన్నదాన సత్రానికి ఇచ్చిన భూమిని రెవెన్యూ అధికారులు ప్రైవేటు వ్యక్తులకు ఎలా దారాధత్తం చేస్తారని భరత్ ప్రశ్నించారు. ప్రభుత్వ, దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దీనిపై కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి, పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, యలమంచిలి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట సమన్వయకర్త కంబాల జోగులు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూర్య విజయనగరం

### పనుకు వలస-వంతరాం రోడ్డుకి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బేబి నాయన

**3.5 కోట్లతో నిర్మాణపు పనులకు శ్రీకారం**



**తెర్లాం, మార్చి 3 (మేజర్ న్యూస్) :** పనుకు వలస నుంచి వంత రాం బి.టి. రోడ్ నిర్మాణ పనులు కు నిధులు మంజూరు చేయించి న బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) కృషి అభినందనీయం. గత కొంతకాలంగా పనుకు వలస అడ్డు రోడ్ జంక్షన్ నుంచి లొచేర్ల మీదుగా వంతరాం-బల్జిపేట పోవు బిటి.రోడ్డు గతుకుల మయశీగా మారడంతో ఆరొడ్ దుస్థితి చూసి న ఎమ్మెల్యే బేబీ నాయన నిధులు మంజూరు కు కృషిచేశారు. త త్ ఫలితంగా 3.5 కోట్ల రూపాయలు నిధులు తో రోడ్ పనులకు శ్రీకారం చుట్టారు. దాంతో పనుకు వలస లోచెర్ల ఆమిటి కొల్లివలస కొరటాం తదితర గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కృషిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## హౌస్ టాక్స్ వసూళ్లపై కఠిన ఆదేశాలు

**- 100 శాతం వసూలే లక్ష్యం - ఎంపీడీవో ఎస్.రామకృష్ణ**



**బాడంగి, మార్చి 3, మేజర్ న్యూస్ :** మండలం లోని గ్రామ పంచాయతీల్లో హౌస్ టాక్స్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సోమ వారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. పంచాయతీ అభివృద్ధి అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ నుంచి హౌస్ టాక్స్‌ను 100 శాతం వసూలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మండలంలో 84.34 శాతం టాక్స్ వసూళ్లు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన బకాయిలను త్వరితగతిన వసూలు చేసి పూర్తి స్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులను ఆదేశించారు. వసూళ్లలో నిర్లక్ష్యం సహించబోమని, గ్రామాల వారీగా ప్రణాళిక రూపొందించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల ఆర్థిక బలపాటుకు హౌస్ టాక్స్ వసూళ్లు ప్రధాన ఆధారమని, అందరూ సమన్వయంతో పని చేసి శాతం శాతం వసూళ్లు పూర్తి చేయాలని ఎంపీడీవో స్పష్టం చేశారు.

## 2027 సెన్సెస్‌పై అధికారులకు శిక్షణా తరగతులు



**తెర్లాం, మార్చి 3 (మేజర్ న్యూస్) :** ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు 2027 సెన్సెస్ పై శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు తహసిల్దార్ జి. హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో గల ఎం.వి.జి.అర్ కాలేజ్ ఆవరణలో జరుగు శిక్షణా తరగతులకు జిల్లా అధికారులు ఆర్డీవోలు తహశీల్దార్లు ఎంపీడీఓలు ఎంపిఎల్ కమీషనర్‌లకు ఉప తహశీల్దార్లు హాజరు కావడం జరిగిందన్నారు. అందుకు మండల ప్రబుత్వ కార్యాలయాలకు పనులు నిమిత్తం వచ్చిన ప్రజలు గమనించాలని కోరారు. మరల 6వ తేదీ నుంచి మరల సేవలు ప్రారంభిస్తారని గ్రహించ గలరని ఆయన కోరారు.

# మూలకి చేరిన శుద్ధ జల ప్లాంట్లు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** గత కొన్నేళ్లుగా తీర ప్రాంత గ్రామాలలో ఫ్లోరైడ్ సమస్య బాధిస్తోంది. మండలంలో చాలా వరకు జ్ఞాపకాలలో ఫ్లోరైడ్ సమస్య వలన నరాల బలహీనత తో పాటు కాళ్లు చేతులు వంకర తిరిగిపోవడంతో ఈ సమస్యతో బాధపడేవారు పలు రుగ్మతలకు గురయ్యేవారు. ఇందుకు ప్రధాన కారణం గ్రామాలలో తాగునీటి సమస్య కారణమని భావించి తీర ప్రాంత గ్రామాల్లో ఉన్న పరిశ్రమలు శుద్ధ జలాలను అందించేందుకు ముందుకొచ్చాయి. దశాబ్దం నర కిందట అరబిందో పరిశ్రమతో పాటు మైలాన్, విజయనగర్ బయోటెక్ వంటి పరిశ్రమలు సిఎస్ఆర్ నిధులు కింద శుద్ధ చాలా ప్లాంట్లను ఏర్పాటు చేశాయి.

ఇందుకుగాను అప్పట్లో ఒక్కో ప్లాంటుకు రూ.5 5 లక్షల వరకు వెచ్చించి ప్లాన్లతో పాటు పరికరాలను కూడా ఏర్పాటు చేసి శుద్ధ జలాలను అందించే విధంగా చర్యలు చేపట్టింది. తర్వాత క్రమేనా మింటెనెన్స్ కింద పంచాయతీల భరించాలని పరిశ్రమల ప్రతినిధులు చేతులెత్తేయడంతో పంచాయితీలు అంత నిధులు భరించలేకపోవడంతో శుద్ధ జలాల ప్లాంట్లు పనిచేయక అటకెక్కాయి. దీనితో తీర ప్రాంతంలో శుద్ధ జలాల సమస్య మొదటికి రావడంతో పలు గ్రామాలలో ఫ్లోరైడ్ సమస్య రుగ్మతలతో అనారోగ్యాల బారిన పడుతున్నారు. పరిశ్రమల ద్వారా ఏర్పాటు చేసిన శుద్ధ జలాల ప్లాంట్లు మూలకు చేరడంతో మనలోని సుదీర్ ప్రాంతాల్లో ఉన్నవారు మండల కేంద్రమైన పూసపాటిరేగలో ప్రైవేట్ శుద్ధ జలాల ప్లాంట్లను ఆశ్రయించి అధిక ధరలకు శుద్ధ జలాలను కొనుగోలు చేసుకోవలసి వస్తోంది. మానవ మనుగడకు పంచభూతాలలో తాగునీరు ప్రతి ఒక్కరికి జీవాధారం కావడంతో ఆ శుద్ధ జలాలు సామాన్యులకు అందక పోవడంతో పరిశ్రమల నిర్వాహకుల తీరుతో పాటు పంచాయతీ పాలకుల నిర్లక్ష్యంపై కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పదుల సంఖ్యలో మూలకు చేరిన శుద్ధ జలాల ప్లాంట్లు సామాన్యులకు అందుబాటులోకి వచ్చే విధంగా పాలకులు, అధికారులు చొరవ తీసుకోవాలని పలు గ్రామాలకు చెందినవారు ప్రాధేయపడుతున్నారు.

# అరెస్టులు అమానుషం

**అంగన్వాడీ యూనియన్ నాయకుల అరెస్టులు ఖండిస్తున్నాం**

**డిమాండ్లు పరిష్కరించేంతవరకు పోరాటాలు తప్పవు**

**జాతీయ రహదారిపై ర్యాలీలు, మానవహారం చేసిన అంగన్వాడి కార్యకర్తలు**

**పిలుపునిచ్చిన సిఐటియు జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ**



**భోగాపురం, మార్చి3 (మేజర్ న్యూస్) :** డిమాండ్ల సాధన కోసం, ఏదైతే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల పరిష్కారం కోసం చేపట్టిన మహాధర్నాను విఫలం చేయాలనే దురుద్దేశంతో అంగన్వాడి యూనియన్ నాయకులను, కార్యకర్తలను అరెస్టులు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా భోగాపురం జాతీయ రహదారిపై ర్యాలీలు, మానవహారం చేసి నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి. సూర్య నారాయణ ఆధ్వర్యంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షులు జి.ప్రవీణ, కార్యదర్శి ఎస్.శ్రీలక్ష్మి సమక్షంలో తీవ్ర నిరసనలు చేపట్టారు. గతంలో వైకాపా ప్రభుత్వంలో 42 రోజులపాటు చారిత్రాత్మకమైన సమ్మెను అంగన్వాడీలు నిర్వహించారు. మేము అధికారంలోకి రాగానే మీ సమస్యలని పరిష్కరించే దిశగా వెళ్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఈరోజు నిమ్మకు నీరెత్తని విధంగా ఉండడం పై ప్రశ్నించారు. విజయవాడలో చేపడుతున్న మహా ధర్నాలో తమ నాయకులను అరెస్ట్ చేయడం తగదని తక్షణమే వారిని విడిచి పెట్టడంతో పాటు, ఇచ్చిన హామీలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ఎన్.వి. రమణ, అంగన్వాడి నాయకులు పి.అనిత, ఎం.కృష్ణవేణి, సుజాత, వరలక్ష్మి తదితర కార్యకర్తలు, సహాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇళ్ల పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

**- డీఎల్డీవో కిరణ్ కుమార్**




**రామభద్రపురం, మార్చి 3 (మేజర్ న్యూస్) :** మండలంలో ఇళ్ల పన్నుల వసూళు వేగవంతం చేయాలని డీఎల్డీవో కిరణ్ కుమార్ ఆదేశించారు. మండల కేంద్రంలో మంగళవారం షాపులవద్దకు వెళ్లి ఇళ్ల పన్నుల వసూళు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీలోగా శతశాతం వసూళు చేయాలని తెలిపారు. మండల కేంద్రంతోపాటు అన్ని పంచాయతీల్లో ఇళ్ల పన్నుల వసూళ్లు ముమ్మరం చేయాలన్నారు. ఇప్పటివరకు మండలంలో ఎంత డిమాండ్ ఉంది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ, ఇన్చార్జ్ ఈవో బొద్దూరు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులకు మౌలిక సదుపాయాలు తప్పనిసరి



**బాడంగి, మార్చి 3, మేజర్ న్యూస్ :** మండలం లోని గొల్లాది గ్రామ పంచాయతీ పరిధిలోని బోయబంధ పనులను మంగళవారం ఏపీఓ కే.సాయిరాం పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికుల కోసం పని ప్రదేశంలో తప్పనిసరిగా నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స పెట్టె (ఫస్ట్ ఎయిడ్ బాక్స్) వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల ప్రదేశాలలో కూడా ఇదే విధంగా పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులు ఉదయం 7 గంటలకే పనులకు హాజరుకావాలని తెలిపారు. రోజుకు రూ.307 వేతనం పొందాలంటే ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం రోజుకు రెండు పూటల కొలతలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వరరావు పాల్గొన్నారు.

# డిపాజిట్ స్కీమ్ ముసుగులో బాధితులకు శఠగోపం

**- రూ.54 లక్షల రూపాయల మోసం.. - తప్పించుకునేందుకు ప్రయత్నం - 24 గంటల్లోనే భార్యాభర్తల అరెస్ట్ చేసిన - పెందుర్తి పోలీసుల**

**పెందుర్తి, మార్చి 3, మేజర్‌న్యూస్:** అధిక లాభాలు వస్తాయని ఆశ చూపిస్తూ "డిపాజిట్ స్కీమ్" పేరుతో అమాయక ప్రజల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేసిన భార్యాభర్తలను పెందుర్తి పోలీసులు కొన్ని గంటల్లోనే అరెస్ట్ చేశారు. మొత్తం రూ.54 లక్షల మేర సొమ్ము సేకరించి తిరిగి చెల్లించకుండా మోసం చేసిన ఘటన పెందుర్తి లో కలకలం రేపింది. పురుషోత్తపురం ప్రాంతానికి చెందిన ఇతంశెట్టి ఉమ (33), టీ. లతా కుమారి (39), శ్రీ ఎల్లంకి సత్యమూర్తి (45)లను లక్ష్యంగా చేసుకున్న నిందితులు "డిపాజిట్ చేస్తే తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయి" అంటూ నమ్మబలికారు. బాధితులు పెట్టుబడుల రూపంలో చెల్లించిన మొత్తం రూ.54 లక్షలు తిరిగి చెల్లించకుండా తప్పించుకోవడంతో మోసం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై ఇతంశెట్టి ఉమ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సంబంధిత సెక్షన్లు మరియు అనియంత్రిత డిపాజిట్ స్కీమ్స్ నిషేధ చట్టం, 2019 కింద కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో నిందితులు దాసరి తులసి (28), ఆమె భర్త దాసరి సురేష్ (38), అసివానిపాలెం, కంచరపాలెం నివాసితులు. కేసు నమోదు చేసిన వెంటనే పెందుర్తి సిఐ కే.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు ప్రారంభించారు. ఆధారాలు సేకరించి, నిందితుల కదలికలను ట్రాక్ చేసి, 24 గంటల్లోనే వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రిమాండ్ కు తరలించారు. పోలీసుల విచారణలో నిందితురాలు దాసరి తులసిపై ఇదే తరహా మోసం కేసులు ద్వారక మరియు కంచరపాలెం పోలీస్ స్టేషన్లలో కూడా నమోదైనట్లు బయటపడింది. దీంతో ఈ మోసం మరింత విస్తృతంగా జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మరిన్ని బాధితులు ఉన్న అవకాశంపై దర్యాప్తు కొనసాగుతోంది.



**- పోలీసులు ప్రజలకు గట్టి హెచ్చరిక..!**

అధిక లాభాలు, తక్కువ కాలంలో రెట్టింపు డబ్బు వంటి ఆశలు చూపించే అనధికారిక డిపాజిట్ స్కీమ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థ చట్టబద్ధమా కాదా అనేది నిర్ధారించుకోవాలని, ఎలాంటి అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. త్వరిత చర్యలతో నిందితులను అరెస్ట్ చేసిన పెందుర్తి పోలీసుల పనితీరుపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు న్యాయం జరుగేలా దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

# అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు...

**- అంగన్వాడీ వర్కర్లకు కూటమి మొండి చెయ్యి - న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సిందే - అంగన్వాడీ లకు న్యాయం చేయకుండా మీడియాలో గొప్పలు చేపద్దు.. - ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం ఉద్రుతం చేస్తాం**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**





అంగన్వాడి వర్కర్స్ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తుంటే అరెస్టులు చేస్తున్నారని స్టీల్ సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.అయోధ్య రామ్, యు.రామస్వామిలు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గత నాలుగు సంవత్సరాలుగా జీతాలు లేకుండా ఇబ్బందులు పడుతున్న ఏపీ అంగన్వాడీ వర్కర్స్ శాంతియుతంగా చేస్తున్న దీక్షలను రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా అరెస్టులతో అణచివేయాలని చూస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండగా అంగన్వాడి వర్కర్స్ డిమాండ్లను పరిష్కరిస్తామని. జీతాలు పెంచుతామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు వాటిని ఉక్కుపాదంతో అణిచివేయాలనుకోవడం అత్యంత దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. మహిళలని చూడకుండా వారి కనీస అవసరాలను గుర్తించకుండా అమానుషంగా నిర్బంధించడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని వారు అన్నారు.ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని అంగన్వాడీ వర్కర్స్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు వారు జరిపే ఉద్యమాలకు మద్దతుతో పాటు సంఘీభావం తెలియజేయడానికి కూడా స్టీల్ ప్లాంట్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు సిద్ధంగా ఉందని తెలియజేశారు.

# జింకవిశాలాక్షినగర్‌లో జనారణ్యంలోకి వన్యప్రాణులు

**సాగర్ నగర్, మార్చ్ 3, మేజర్‌న్యూస్:** నగరంలో కాంక్రీట్ జంగిల్ విస్తరిస్తుండటంతో వన్యప్రాణులు దారి తప్పుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం విశాలాక్షినగర్ నివాస ప్రాంతంలో ఒక అడవి జింక సంచరించింది. కంబాలకొండ అభయారణ్యం నుంచి ఆహారం,నీటి కోసం ఇవి జనావాసాల్లోకి వస్తున్నట్లు తెలుస్తోంది.?నగరంలోకి వస్తున్న జింకలు దుప్పులు వీధి కుక్కల బారిన పడటమే కాకుండా,వాహన ప్రమాదాలకు గురవుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి,వన్యప్రాణులు జనావాసాల్లోకి రాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# సీనియర్ కార్యకర్త కుటుంబానికి వాసుపల్లి రూ.5000 చేయూత అక్కయ్యపాలెం



**అక్కయ్యపాలెం, మార్చి 3, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి. తన సేవా కార్యక్రమంలో భాగంగా 35వ వార్డులో సీనియర్ కార్యకర్త సిమ్మ పుష్ప కుటుంబానికి వాసుపల్లి గణేష్ కుమార్ సొంత నిధులతో రూ. 5000 రూపాయలు చేయూతనందించారు. 35వవార్డు అధ్యక్షుడుఅలుపన కనకారెడ్డి ద్వారా విషయం తెలుసుకొని వైసిపి సీనియర్ కార్యకర్త పుష్ప భర్త సిమ్మ శ్రీను హార్ట్ ఎటాక్, షుగర్ వ్యాధితో ఇబ్బంది ఎదుర్కొంటున్న నేపథ్యంలో వార్డు వైసీపీ శ్రేణులతో కలసి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మెడికల్ ఖర్చులకు సాయం అందించి భరోసా కల్పించారు. కాసేపు వారితో మాట్లాడి ధైర్యం అందించారు. నియోజకవర్గంలో ప్రజలతో పాటు తనతో నడిచే వైసీపీ శ్రేణులకు కష్టమంటే తోడుండే నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ అని పలువురు ప్రశంసిస్తున్నారు. సొంత నిధులతో అధికారంలో లేకున్నా కూడా సేవలు కొనసాగిస్తున్న ఏకైక నాయకుడు తమ వాసుపల్లి గణేష్ కుమార్ అని దక్షిణ శ్రేణులు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో. వైఎస్ఆర్సిపి సిటీ సెక్రెటరీ,, అబ్బిరెడ్డి ఆది విష్ణు రెడ్డి. గంగాధర్, కర్రీ రాము. నాగిరెడ్డి. ఈశ్వరరావు. పోలవరపు రమణమ్మ. పిల్లి నగేష్. దేవర రాజు. పట్నాన మీనా. చంద్రశేఖర్. కొండమ్మ. తదితరులు పాల్గొన్నారు

# కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**- పీఎం పాలెం - గాజువాక ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు**



**పెద గంట్యాడ, మేజర్‌న్యూస్:** నగరంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యల భాగంగా విశాఖ నగర పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు పీఎం పాలెం మరియు గాజువాక పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పోలీసు సిబ్బంది ఆయా ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి నివాసుల వివరాలు సేకరించడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీల సమయంలో అనుమతి లేకుండా నిల్వ ఉంచిన 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా సరైన పత్రాలు లేని 10 వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. సంబంధితులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇలాంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు తరచూ నిర్వహిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజి ఏమైంది



**కొత్తూరు మార్చి 03(మేజర్ న్యూస్ )** :వంశధార నిర్వాసితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజి ఏమైందని కొత్తూరు మండల వైసీపీ నేతలు ప్రశ్నించారు. మంగళవారం కొత్తూరు మండలం మెట్టూరు లో నిర్వహించిన మీడియా సమావేశం పాల్గొన్న కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ , నిర్వాసిత సర్పంచ్ లు యర్లంకి ధర్మారావు , పెదకోట సాదుబాబు వైసీపీ రైతు నేత నిమ్మగడ్డ కృష్ణమూర్తి, ఈ విధంగా అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 లో పాతపట్నం ఎమ్మెల్యే గా గెలుపొందిన రెడ్డి శాంతి నిర్వాసితులకు అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక ప్యాకేజి క్రింద 217 కోట్లు రూపాయలు మంజూరు చేయించి 70శాతం మంది నిర్వాసితుల ఏకౌంట్లలో జమచేయడం జరిగిందని మిగిలిన ముప్పై శాతం మందికి శాంకేతిక కారణాలు వలన చెల్లింపులు నిలిచిపోయాయని వారు అన్నారు.తర్వాత అధికారం లోనికి వచ్చిన కూటమి ప్రభుత్వానికి మిగిలిన ముప్పై శాతం మందికి ప్రత్యేక ప్యాకేజి నిధులు విడుదల చేయాలని పలు పర్యాయాలు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని వారు ఆరోపించారు. 2024 లో జరిగిన ఎన్నికల క్యాంపైన్ లో కొత్తూరు కు విచ్చేసిన అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు వంశధార నిర్వాసితులకు ఇచ్చిన హామీ అధికారం లోనికి వచ్చి రెండు సంవత్సరాలు అయినా నేటికీ పట్టించుకొనే దాఖలాలు లేవని వారు తీవ్రంగా ఆరోపించారు. నిర్వాసితుల మద్దత్తు తో గెలిచిన ఎమ్మెల్యే గోవిందరావు స్పెషల్ ప్యాకేజి గూర్చి మాట్లాడం లేదన్నారు. గతం లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చుతారని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్న నిర్వాసితులకు నిరాసే మిగిలిందని అన్నారు. 2026 లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో నిర్వాసితుల సంక్షేమానికి ఒక్క రూపాయి కేటాయించ లేదన్నారు. మాటలతో పబ్బం గడుపు కొంటున్న ఎమ్మెల్యే నిర్వాసితుల సంగతి మరచిపోయారని వారు ఆరోపించారు. కూటమి నేతలు తమ స్వార్ధ ప్రయోజనాలు తప్ప నిర్వాసితులకు న్యాయం చేస్తామని కనీస ఆలోచన లేకపోవడం దురదృష్ట కరమన్నారు. మీడియా సమావేశం లో చింతాడ సూర్య నారాయణ, సర్పంచ్ లు యర్లంకి ధర్మారావు పెదకోట సాదుబాబు , నిమ్మగడ్డ కృష్ణ మూర్తి , మురపాక శంకర్, మఠం పూర్ణ, రమణ మని తదితరులు పాల్గొన్నారు.




# మండల కమిటీతో కృష్ణ చైతన్య సమావేశం



**సారవకోట మార్చి 3 మేజర్ న్యూస్ :**సారవకోట మండలం ఒక ప్రైవేట్ కళ్యాణమండపం లో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అధ్యక్షతన గ్రామ , మండల కమిటీలు డిజిటలైజేషన్ పై సమావేశం మంగళవారం జరిగింది , పార్టీ అభివృద్ధిపై పార్టీ శ్రేణులకు కృష్ణ చైతన్య దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశం లో మండల అధ్యక్షులు , సర్పంచ్లు , ఎంపిటిసిలు, క్లస్టర్ కో ఆర్డినేటర్లు, గ్రాజ లు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు , కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తీరప్రాంత అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు



**- విద్యుత్ దీపాల ఏర్పాటుకు ఆమోదం.**

**- - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.**

**నరసన్నపేట మార్చి 3 మేజర్ న్యూస్** :నరసన్నపేట నియోజకవర్గంలో తీరప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు నింపే దిశగా కీలక ముందడుగు పడిందని, పార్లమెంట్ సభ్యులు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రతిపాదన మేరకు కూల్ ఇండియా లిమిటెడ్ సంస్థ సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కార్యక్రమం కింద తీరప్రాంతాల్లో ఎలక్ట్రికల్ దీపాల ఏర్పాటు చేపట్టనున్నట్లు పోలాకి మండలం కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఓ ప్రకటనలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తీరప్రాంత గ్రామాలు సాయంత్రం తర్వాత చీకటిలో మగ్గిపోతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు భద్రత, సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదనను కేంద్ర మంత్రి ముందుకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలు రాత్రివేళల్లో రాకపోకలు సాగించేందుకు సరైన వెలుతురు అవసరమని, మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రత దృష్ట్యా వీధి దీపాలు అత్యంత అవసరమని అన్నారు.ఈ ప్రతిపాదనకు సంబంధించి అవసరమైన పరిపాలనా ప్రక్రియలు పూర్తి చేసి శాంక్షన్ సాధించడంలో కేంద్ర మంత్రి కీలక పాత్ర పోషించారని తెలిపారు. తీరప్రాంత అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న కేంద్ర మంత్రివర్యులకు తీరప్రాంత ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వెల్లడించారు.సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు కానున్న విద్యుత్ దీపాల ద్వారా రాత్రివేళల్లో ప్రమాదాలు తగ్గడమే కాకుండా సామాజిక భద్రత మెరుగుపడుతుందని, తీరప్రాంతాల్లో అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చి నరసన్నపేట నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డితో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భేటీ



**ఆమదాలవలస, మార్చి 3, మేజర్ న్యూస్:**తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ స్పీకర్, వైసీపీ రాజకీయ వ్యవహారల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, ఆయన తనయుడు, యువనేత తమ్మినేని చిరంజీవినాగ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్ర రాజకీయాలతో పాటు శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో నెలకొన్న విధ్వంసకర పరిస్థితులపై తమ్మినేని సీతారాం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తన నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ చూడని భయానక వాతావరణం ప్రస్తుతం రాష్ట్రంలో ఉందన్న ఆయన, ప్రభుత్వం కేవలం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతూ 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. వైసీపీ హయాంలో వెలుగు వెలిగిన విద్య, వైద్యం, సంక్షేమ వ్యవస్థలను కూటమి సర్కార్ పూర్తిగా నీరుగార్చిందని, అట్టడుగు వర్గాల ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.?తిరుమల లడ్డూ వివాదం, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం కావాలనే రాద్ధాంతం చేస్తోందని, ప్రశ్నించే వారిని తీవ్ర వేధింపులకు గురిచేస్తోందని జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూనే, కూటమి సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టాలని తమ్మినేని సీతారాంకు దిశానిర్దేశం చేశారు.

# రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలసిన డిసిసి అధ్యక్షులు సనపల



**ఆమదాలవలస, మార్చి 3, మేజర్ న్యూస్:**తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్‌లో నిర్వహించిన డీసీసీ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుల 'సంఘటన సృజన అభియాన్' శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సోమవారం శ్రీకాకుళం జిల్లా డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన సనపల అన్నాజీరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు వై.ఎస్. షర్మిల సమక్షంలో జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతంపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యకలాపాలను విస్తరించాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గట్టిగా స్పందించాలని రాహుల్ గాంధీ దిశానిర్దేశం చేసినట్లు అన్నాజీరావు పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ శక్తివంతంగా ఎదగడానికి సమన్వయంతో అందరిని కలుపుకొని ముందుకు సాగాలని రాహుల్ గాంధీ సూచించినట్లు సనపల అన్నాజీరావు స్పష్టం చేశారు.

# రహదారి నిర్మాణాలకు నిధులు మంజూరు



**ఆమదాలవలస, మార్చి 3, మేజర్ న్యూస్:**ఆమదాలవలస మండలంలో రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం రూ. 4.10 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం నుంచి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆమదాలవలస నుంచి రామచంద్రాపురం రోడ్డుకు రూ. 90 లక్షలు, తొగరాం రోడ్డుకు రూ. 3.20 కోట్లు నిధులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో రోడ్డు నిర్మాణాలు సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రోడ్లు భవనాల శాఖామంత్రి జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.




## జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం, మార్చి 3 : మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలకు, అధికారులకు, కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి 'హోలీ' పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగుల పండుగ హోలీ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఈ పండుగ సోదర భావానికి, స్నేహానికి చిహ్నమని ఆయన పేర్కొన్నారు. అందరితో కలిసి మెలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వసంత కాలపు రాకను చాటిచెప్పే ఈ హోలీ పండుగ జిల్లా ప్రజలందరి ఇళ్లలో సుఖసంతోషాలు నింపాలని కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి తన సందేశంలో ఆకాంక్షించారు.

## చంద్రగ్రహణం సందర్భంగా తోటపల్లి ఆలయాలు మూసివేత

**- ఉదయం 10 గంటల నుండి మూసివేసిన ఆలయాలు - దేవస్థానం ఈవో బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి**
**- గరుగుబిల్లిలో శ్రీషిరిడి సాయిబాబా ఆలయం మూసివేత - సంప్రోక్షణ అనంతరం యధావిధిగా దర్శనాలు కొనసాగింపు**




**గరుగుబిల్లి, మార్చి 3, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయముతో పాటు శ్రీకోదండరామ స్వామి ఆలయాలను సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి మూసి వేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు కోదండరామస్వామి ఆలయాలను మూసి వేయడం జరిగిందని ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ గ్రస్తోదయ చంద్రగ్రహణం పురస్కరించుకుని ఉదయం ఉభయ దేవాలయాలలో నిత్య కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పల ఆచార్యులు నిర్వహించిన అనంతరం ఉదయం 10 గంటలకు తలుపులు మూసి వేశామన్నారు. బుధవారం ఉదయం గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమాల అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులకు యధా విధిగా సర్వదర్శనం కార్యక్రమానికి అనుమతించడం జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడించారు. భక్తులు ఈవిషయం గమనించాలని ఈఓ బండ్లమూడి శ్రీనివాస్ తెలియజేశారు. అదేవిధంగా సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంను మూసివేశారు. గ్రహణం అనంతరం సంప్రోక్షణ అనంతరం భక్తులకు యధావిధిగా సర్వదర్శనం కార్యక్రమంకు అనుమతించనున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.

### సిఐటియు ఆధ్వర్యంలో నిర్బంధానికి, అక్రమ అరెస్టులకు

## నిరసనగా అంగన్వాడీల ఆగ్రహం

**- అంగన్వాడీలు మండల కార్యాలయం ఎదుట నిరసన, మానవహారం**




**సీతానగరం మార్చ్ 3 మేజర్ న్యూస్ :** అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ తలపెట్టిన చలో విజయవాడకు కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులను ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేసి అంగన్వాడీల సిబ్బందిని నిర్బంధించడం హాస్టల్ చేయడం సరైన పద్ధతి కాదని సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసనతో పాటు మానవహారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకట రమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు,అంగన్వాడి యూనియన్ నాయకులు లివి, రామలక్ష్మి, యం.సునీత, వై.యశోద తదితరులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కూటమి పెద్దలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా అంగన్వాడీలు జిల్లా స్థాయిలో నిరసన దీక్షలు చేపట్టడం, అనంతరం సోమవారం విజయవాడ లో మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో సమస్యలు పరిష్కారానికి సానుకూలంగా స్పందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను విజయవాడ చేరుకోకుండా నిర్బంధించడం, ఎక్కడికక్కడ అడ్డుకోవడం జరిగిందని అందులో భాగంగానే సోమవారం అర్ధరాత్రి నిరసన శిబిరం వద్ద దీక్షలో ఉన్న అంగన్వాడీ నాయకులను బలవంతంగా అరెస్టు చేయడం జరిగిందని, ఈ దుర్మార్గపూరితమైన ప్రభుత్వ వైఖరికి నిరసనగా తహసీల్దార్ వారి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి,మానవహారం నిర్వహించడం జరిగింది. జీతాలు పెంచమని అంగన్వాడీలు కోరుతుంటే చిన్న చిన్న డిమాండ్లు పరిష్కరించామని సాకులు చూపించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఎమ్మెల్యేలకు ,ఎమ్మెల్సీలకు జీతాలు పెంచుకున్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు అంగన్వాడీలు చేస్తున్న ఆందోళన కు స్పందించకపోవడం విచారకరమని . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి నిర్బంధ పూరితమైన చర్యలు మానుకోవాలని తక్షణమే అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని డిమాండ్ చేశారు, లేనియెడల సిఐటియు నాయకత్వంలో అంగన్వాడీల ఉద్యమం గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలుఇస్తోదుల రమణమ్మ,ఇల్లా పార్వతి, మేరీ,రాణి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మద్యం ధ్వంసం



**సీతానగరం, మార్చి 3 (మేజర్ న్యూస్) :** సీతానగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి. పద్మావతి తన సిబ్బందితో కలిసి స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన (18.54) లీటర్లు అక్రమ మద్యాన్ని బుధవారం పార్వతీపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.సంతోష్ ఆధ్వర్యంలో ధ్వంసం చేయటం జరిగింది. ఈమేరకు మాట్లాడుతూ గ్రామాల్లో నాటు సారా తయారు చేయడంతో పాటు రవాణా చేయడం మరియు విక్రయించడం అనధికార మద్యం విక్రయాలు చేసిన చట్టరీత్యా నేరమని నాటు సారా మద్యం సేవించడం వలన జరిగే అనర్ధాలపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు.గ్రామాల్లో నాట్ సారా తయారు చేయడం రవాణా చేయడం మరియు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అదే విధంగా గ్రామాల్లో ఎక్కడైనా అనధికారికంగా మద్యం అమ్మితే వివరాలు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో నాటు సారా మరియు మద్యం విక్ర యాలు చేపడితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 లేదా 9440902373 మొబైల్ నెంబర్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు అక్షరాంధ్ర, ఉల్లాస్ ఫ్రీ ఫైనల్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



**సీతానగరం, మార్చి 3, మేజర్ న్యూస్ :** అందరికీ విద్య వయోజన విద్యలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగు ఆధ్వర్యంలో ఉల్లాస్, అక్షరాంధ్ర కార్యక్రమంను అమలు చేయడం జరుగుతుందని మండల వెలుగు ఏపీఎం భారతి తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ అక్షరాంధ్ర, ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) రెండవ విడత నిర్వహిస్తున్న కార్యక్ర మంలో భాగముగా బుధవారం అభ్యాసకులకు ఫ్రీ ఫైనల్ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండ లానికి సంబంధించి సుమారు 2480 మంది అభ్యాసకులు ఫ్రీ ఫైనల్ పరీక్ష నిర్వహించడం .అదే విధంగా ఈనెల 15వ తేదీన అభ్యాసకులకు అర్హత పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం అక్షరాంధ్ర మరియు ఉల్లాస్ కార్యక్రమమును వయోజన విద్యాశాఖ మరియు రాష్ట్ర ప్రాథమిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో కార్యక్రమము ను విజయవంతం నిర్వహించడం జరుగుతుందని. ప్రతి పదిమంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్‌ను నియమించడం జరిగిందని. వాలంటీర్ల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నారు. మహిళలకు చదవడం,రాయడంతో పాటు ప్రస్తుతం సైబర్ నేరాలు జరు గుతున్న నేపథ్యంలో బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక లావాదేవీలు తదితర అంశాలను నేర్పించనున్నారు. మండలానికి సంబంధించి మహిళా సంఘాల సభ్యులు మరియు ఉపాధి హామీ పథకంలో పనులు చేపడుతున్న వేతన దారులలో సుమారు 2480 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని గ్రామ పంచా యతీల పరిధి లోని వివోఏలు, వాలంటీర్లు నిరక్షరాస్యులను అక్ష రాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని అదే విధంగా ఫ్రీ ఫైనల్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశా మని తెలిపారు. ఈ సమావేశంలో వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ మహిళలపై కూటమి ప్రభుత్వ అమానుష దాడిని ఖండించండి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ మహిళలపై కూటమి ప్రభుత్వ అమానుష దాడిని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పాలకొండ లో దుర్గగుడి సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ హిమాప్రభ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి అమరవేణి మాట్లాడుతూ వేతనాల పెంపుకై జరుగుతున్న ఉద్యమాన్ని బలపరచండి... అంగనవాడిలో 42 రోజులు సమ్మె సందర్భంగా ఐక్యంగా పోరాడండి మా ప్రభుత్వం వచ్చాక అంగనవాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి వేతనాలు పెంచమని అంగన్వాడీలు శాంతియుతంగా విజయవాడలో ధర్నా నిర్వహిస్తుంటే తెల్లవారి జామున అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండించారు అంగనవాడి వేతనాల వెంటనే పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు నిరసన కార్యక్రమం ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.గౌరేశ్వరి,అంగన్వాడి వర్కర్స్ ఎండ్ హెల్పర్స్ యూనియన్ పాలకొండ ప్రాజెక్ట్ కమిటీ నాయకులు జి.జెస్సి బాయ్, నిర్మల, భవాని, మనీ, శారద, లలిత, సిఐటియు పాలకొండ మండల కార్యదర్శి కాదరాము, చిట్టమ్మ, ఎం.వీర నాయుడు, బి.శివ, సిహెచ్ సంజీవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దూసి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు అక్రమ అరెస్టులు అన్యాయం



**బొబ్బిలి, మార్చి 03 (మేజర్ న్యూస్) :** అంగన్వాడీల అక్రమ అరెస్టులు అన్యాయమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శంకరరావు అన్నారు. విజయవాడలో అంగన్వాడీల అరెస్టులకు వ్యతిరేకంగా స్థానిక యాదవవీధి జంక్షన్లో మంగళవారం మానవహారం చేసి నిరసన తెలిపారు. కనీస వేతనాలు అమలు చేయాలని వైసిపి హయాంలో సమ్మె చేస్తే టెంట్లు వద్దకు వచ్చిన టీడీపీ నాయకులు అంగన్వాడీల పోరాటానికి మద్దతు ఇచ్చి అధికారం లోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న సమస్యలు పరిష్కారం చేయకపోవడం అన్యాయమన్నారు. పెరుగున్న ధరలకు అనుగుణంగా వేతనాలు, మెనూ చార్జీలు పెంచాలని, అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలనీ కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.గోపాలం, అంగన్వాడీ యూనియన్ నాయకులు నిర్మల, కామేశ్వరి, ప్రసన్న, నిర్మల, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు



**గుర్ల, మార్చి 3 (మేజర్ న్యూస్) :** అంగన్వాడి కార్యకర్తలు సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సిఐటియు నాయకులు అంబల్ల గౌరు నయుడు స్పష్టం చేశారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యాలయం నుండి అంగన్వాడీ వర్కర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే దశలవారీగా తమ పోరాటం చేస్తామని తెలుపుతూ చిత్తశుద్ధితో ఉంటే అంగన్వాడీ కార్యకర్తలుకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల పరిష్కారం చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి రాగానే మీ సమస్యలని పరిష్కరించే దిశగా వెళ్తామని చెప్పిన పాలకులు నేడు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. విజయవాడలో మహాధర్నాలో తమ నాయకులను చేపట్టిన ధర్నాలు అరెస్ట్ చేయడం తగదని తక్షణమే వారిని విడిచి పెట్టడంతో పాటు, ఇచ్చిన హామీలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా గుర్ల ఎస్సై నారాయణరావు అక్కడ చేరుకొని ధర్నా చేయడానికి పరిమిషన్ లేదని రాలి వరకే ఉందని తెలిపారు.ఎట్టి పరిస్థితిలో ధర్నా చేస్తే అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ రాయిలో అంగన్వాడి యూనియన్ నాయకులు తదితర కార్యకర్తలు, సహాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలికలు అన్ని ఎల్లప్పుడూ ఆత్మ రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ అప్పలనాయుడు



**లక్క వరపు కోట, మార్చి 3 (మేజర్ న్యూస్) :** మహిళలు విద్యార్థినిలు అపరిచితులు ఒంటరిగా వున్నా సమయాలలో ఆత్మ రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు అన్నారు. మంగళవారం జమ్మదేవి పేట కేంద్రంగా నడపబడుతున్న కొత్త వలన మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల పాఠశాలలో మంగళవారం మహిళా సాధికారికత వారోత్సవాలు లో భాగంగా ఆత్మ సంరక్షణ అనే అంశాలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఆత్మ రక్షణ విషయాలపై అవగాహన కలిగించారు అలాగే వారికి గల హక్కులు బాద్యతలపై కూడా అవగాహన కలిగించారు ప్రస్తుతం సోషల్ మీడియా లో కొన్ని సంఘటనలు కొన్ని దృశ్యాల ద్వారా యువత పెడదారి పడుతున్నారని అటువంటి వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు ముఖ్యంగా అమ్మాయి లు మాయ మాటలు నమ్మి మోస పోవద్దని ఎవరిని గుడ్డిగా నమ్మ వద్దు అని మాధక ద్రవ్యాల కి చెడు వ్యాసనాలకి ఎవరు బానిస కావొద్దు అని బాగా చదువు కుని వున్నత భావాలతో జీవిస్తూ సమాజ శ్రేయస్సు కై పాటు పడాలి అని తెలిపారు పొక్ససో చట్టంపై అత్యవసర సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట ఎస్ఐ నవీన్ పడాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా కేంద్రంలో జరిగిన ధర్నాలో పాల్గొన్న ఏపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసరావు



**లక్కవరపు కోట, మార్చి 3 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ఏపీ జిల్లా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలు ఎల్.కోట మండల ఉపాధ్యాయులతో పాటు ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాని జయప్రదం చేసినందుకు ఆయన ఉపాధ్యాయ సోదరులందరికి కూడా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ద్వారా భావితరాలను తయారు చేయవచ్చని అటువంటి పవిత్రమైన వృత్తిని పవిత్రంగా కొనసాగించే వెసులుబాటు కల్పించకుండా ఇతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులు వినియోగించడం వలన విద్యార్థులకు విలువైన విద్యార్థి జ్ఞానాన్ని అందించలేకపోతున్నామని అలాగే ఈపీఎఫ్ టు జిపిఎఫ్ ఇతర సమస్యలు కూడా ఎప్పటినుంచో పెండింగ్లో ఉన్నాయని ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కెజిబివిలో మహిళా సాధికార వారోత్సవాలు



**నెల్లిమర్ల, మార్చి 3, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల కెజిబివిలో మహిళా సాధికార వారోత్సవాలు పోలీసులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.

ఎస్ఐ బి గణేష్ మహిళా సాధికార వారోత్సవాలు సందర్భంగా కెజిబివి విద్యార్థునులకు అవగాహనా కల్పించారు. సమాజంలో జరు గుతున్న సంఘటనలు, దాడులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇబ్బందులు, ఇతర సమస్యలు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం అయన వసతి గృహంలో సిసి కెమెరాలను పరిశీలించారు.

# పెంట దేవాలయంలో ప్రత్యేక పూజలు



**బొబ్బిలి, మార్చి 03 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి మండలం పెంటగ్రామ శ్రీఅన్నపూర్ణససిత నగరేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం హోలీ/పాల్గుణ శుక్ల పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మేరకు సమరసతసేవాఫౌండేషన్ సంస్థ యొక్క ధర్మప్రచారకులు ధూపం వాసు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు విశేషంగా పాల్గొన్నారు కేతుగ్రస్త చంద్రగ్రహణం కారణంగా పూజలు నిర్వహించిన తరువాత ఆలయం మూసివేశారు.

## రామభద్రపురం ఇన్ఛార్జి ఈఓగా పి.శ్రీనివాసరావు



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** రామభద్రపురం మండలంలో ఈవోగా పని చేసినటువంటి సూరిబాబు ఫిబ్రవరి 28వ తేదీన రిటర్మెంట్ అవ్వటం వలన అదే స్థానంలో ఇంచార్జ్ ఈవోగా జాయిన్ అయినటువంటి బొద్దూరు శ్రీనివాసరావు మూడు సచివాలయాలు సిబ్బందిని . సమావేశం నిర్వహించి పన్నుల వసూళ్లపైన దిశ నిర్దేశాలు సచివాలయ సిబ్బంది అందరికీ ఇవ్వటం జరిగింది. గౌరవ పంచాయతీ రాజ్ మినిస్టర్ అలాగే పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ గారి ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నాటికి 100% పన్నుల వసూళ్లు చేయమని తెలియజేయడం జరిగింది. అందువలన పన్నుల్లో వస్తువులు వేగవంతం చేయటానికి గౌరవ డి ఎల్ డివో కిరణ్ కుమార్ అలాగే గౌరవ డిప్యూటీ ఎంపీడీవో రమణ పంచాయతీ సిబ్బంది ఈరోజు పనులు వసూళ్లు వేగవంతం చేయడానికి పన్ను చెల్లింపుదారు వద్దకు వెళ్లి వేగవంతంగా పనులు చెల్లించాలని ఈరోజు వారికి తెలియజేయడమైనది రామభద్రపురం ఇన్చార్జి ఈవో బొద్దురు శ్రీనివాసరావు.



## ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ గొల్లపల్లి దాడి తల్లి అమ్మవారి పండుగ



**బొబ్బిలి, మార్చి 03 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి గొల్లపల్లి మంగళవారం సాయంత్రం 6-30 నిమిషాలకు శ్రీ శ్రీ శ్రీ గొల్లపల్లి దాడితల్లి అమ్మవారి పండుగ ను మంగళవారం సాయంత్రం ప్రారంభం అయింది.ఈ మేరకు గొల్లపల్లి గ్రామం చివర తూర్పున దాడితల్లి అమ్మవారిని గ్రామం పెద్దలు, మరియు దాడితల్లి గుడి అధ్యక్షులు కురిమెల్ల మధుబాబు గారు, దాడితల్లి ఆలయ కమిటీ సభ్యులు మరియు ప్రజలు సహకారం తో పీరిడి ఈశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంవత్సరం గొల్లపల్లి గ్రామం దేవత పండగ చేస్తున్నారు 12 గ్రామాల విలవేల్పు శ్రీశ్రీశ్రీ దాడితల్లి అమ్మారు పండగ రేపు అనగా బుధవారం నుండి ప్రారంభమై మొదట కన్నవారు ఇంటికి గొల్లపల్లి వంశం ( రాజ ) గొల్లపల్లి గోపాల్ ఇంటివద్దకు వచ్చి పూజలు అందుకుని ఆ తరువాత ఎస్సీ వాళ్ళ ప్రతీ ఇంటికి వెళ్లి పూజలు అందుకుని సుమారు రాత్రి 11-30లోపు అన్ని ఇళ్లకు వెళ్లి పూజలు అందుకు తిరిగి గొల్లపల్లి లో ఉన్న దాడితల్లి గుడి వద్దకు చేరుకొని ఆ పూజలు గుడిలో ఉంచి తిరిగి శుక్రవారం ఉదయం గుడిలో పూజలు శుక్రవారం సాయంత్రం వరకూ పూజలు చేసి గ్రామం లో గతాలు గడప గడపకి ఊరంతా తిరిగి తిరిగి తిరిగి గుడిలో పెడతారు.

# ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం,మార్చి 3, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పార్వతీపురం నియోజకవర్గంతో పాటు మన్యం జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం పార్వతీపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులతో కలిసి పట్టణంలో పర్యటించి ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్, ఆఫీస్ సిబ్బందికి, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి, సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ పండుగల్లో హోలీ కూడా ఒకటని మన పండుగలను ఎప్పుడూ మరిచిపోకూడదని పేర్కొన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,యువత పాల్గొన్నారు.

# నేడు అక్షరాంధ్ర, ఉల్లాస్ ఫ్రీ ఫైనల్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**– వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడి – వయోజన విద్యకు అక్షరాంధ్ర, ఉల్లాస్ కార్యక్రమం**

**– ఈనెల 15న అర్హత పరీక్ష నిర్వహణ..ఏపిఎం అప్పలనాయుడు – వయోజన విద్య,సెర్ప్ ఉమ్మడి భాగస్వామ్యశీతో కార్యక్రమం అమలు**





**గరుగుబిల్లి, మార్చి 3, మేజర్ న్యూస్ :** సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యంగా అధికార యంత్రాంగం నడుం బిగించింది.అందరికీ విద్య వయోజన విద్యలో భాగముగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగు ఆధ్వర్యంలో ఉల్లాస్, అక్షరాంధ్ర కార్యక్రమశీను అమలు చేయడం జరుగుతోంది. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ఆధ్వర్యంలో అక్షరాంధ్ర, ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) రెండవ విడత నిర్వహిస్తున్న కార్యక్ర మంలో భాగముగా బుధవారం అభ్యాసకులకు ఫ్రీ ఫైనల్ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడు వెల్లడించారు.మండ లానికి సంబంధించి 3912 మంది అభ్యాసకులు ఫ్రీ ఫైనల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నా రు.అదే విధంగా ఈనెల 15వ తేదీన అభ్యాసకులకు అర్హత పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాల సభ్యులతో పాటు,మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న వేతన దారుల్లో వున్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం అక్షరాంధ్ర మరియు ఉల్లాస్ కార్యక్రమమును వయోజన విద్యాశాఖ మరియు రాష్ట్ర ప్రాథమిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో కార్యక్రమమును విజయవంతం నిర్వహించడం జరుగుతుందన్నారు.

మహిళా సంఘ్ణఘాల సభ్యులందరికీ చదవడం రాయడం, నేర్పించాలన్నదే అక్ష రాంధ్ర, ఉల్లాస్ కార్యక్రమం యొక్క ఉద్దేశం.వయోజన మహిళలకు చదవడం,రాయడం,నేర్పించడమే కాకుండా బడి మానివేసిన వారిని సైతం గుర్తించి వారిని నేరుగా ఓపెన్ టెన్త్ మరియు వారి ఆసక్తి మేరకు ఓపెన్ డిగ్రీ చదివించాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఉద్దేశం. ప్రతి పదిమంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ ను నియమించారు. వాలంటీర్ల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నారు. మహిళలకు చదవడం,రాయడంతో పాటు ప్రస్తుతం సైబర్ నేరాలు జరు గుతున్న నేపథ్యంలో బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక లావా దేవీలు తది తర అంశాలను నేర్పించనున్నారు. మండలానికి సంబంధించి మహిళా సంఘాల సభ్యులు మరియు ఉపాధి హామీ పథకంలో పనులు చేపడుతున్న వేతన దారులలో 3912 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడించారు. ఈమేరకు వెలుగు సిసిలు చందాన తిరుపతి రావు బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసుల ఆధ్వర్యంలో గ్రామ పంచా యతీల పరిధిలోని వివోఏలు, వాలంటీర్లు నిరక్షరాస్యులను అక్ష రాస్యులుగా తీర్చిదిద్దడం జరుగు తుందని తెలిపారు.అదే విధంగా ఫ్రీ ఫైనల్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల వెలుగు ఎపిఎం పెది రెడ్ల అప్పలనాయుడు పేర్కొన్నారు.

# బాలికలకు ఉచితంగా హెచ్‌పివి టీకా

**– వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ – పిహెచ్‌సి పరిధిలో త్వరలోనే హెచ్‌పివి టీకా కార్యక్రమం**

**– పిహెచ్‌సి పరిధిలో ఉన్న బాలికలకు వేయనున్న వ్యాక్సిన్ – వైద్య సిబ్బందికి సూచనలు సలహాలు అందజేత..డాక్టర్ తిరుమల ప్రసాద్**





**గరుగుబిల్లి, మార్చి 3 (మేజర్ న్యూస్) :** గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ తో పాటు నివారించ దగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరిక ట్టేందుకు హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్)వ్యాక్సిన్‌ను 14 సంవత్సరాల బాలికలకు త్వరలోనే వేయనున్నారు.టీకా ద్వారా పూర్తి గా నివారించగల ఏకైక క్యాన్సర్. జాతీయ స్థాయిలో హెచ్‌పివి టీకా కార్యక్రమంను గత నెల 28వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారం భించగా, రాష్ట్ర స్థాయిలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. అయితే 14 సంవత్సరాల బాలికలకు, అదేవిధంగా 15 సంవత్సరాలు పూర్తికాని బాలిక లకు ప్రారంభ తేదీ నుంచి 90 రోజు ల్లో 15 సంవత్సరాలు పూర్తయ్యే బాలికలు కూడా ఈహెచ్‌పివి టీకాకు అర్హులు.క్యాన్సర్ కు కారణ మయ్యే హెచ్‌పివి టైప్ 16, 18తో పాటు టైప్ 6, 11 రకాల నుంచి రక్షణ కల్పిస్తుందని గరుగుబిల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు.ప్రభుత్వం నిర్వహించే సార్వజనీన టీకాల కార్యక్రమంలో భాగంగా కాకుండా ఇందుకోసం ప్రత్యేక వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

గర్భాశయం క్యాన్సర్ నివారణకు ప్రపంచ స్థాయి వ్యూహంలో భాగంగా హెచ్‌పివి వాక్సినేషన్ చేపట్టా లంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు మేరకు ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నా రు.నాలుగు రకాల క్యాన్సర్లను అరికట్టేందుకు గార్డసిల్-4 రకం హెచ్‌పివి టీకా మందును ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈవ్యాక్సిన్ క్యాన్సర్ కణాలను నివారిస్తుందని తద్వారా క్యాన్సర్ బారిన పడకుండా రక్షించ వచ్చని వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ పేర్కొన్నారు. హెచ్‌పివి వ్యాక్సిన్ ఎప్పటి నుంచి ప్రారంభించాలనే విషయమును జిల్లా వైద్య శాఖ అధికారులు తెలి యజేయాల్సి ఉందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్‌ను వేయడం జరుగుతుందని డాక్టర్ తిరుమలప్రసాద్ వెల్లడించారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసన

**– గరుగుబిల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం**

**– సిఐటియు నాయకులు బి.వి.రమణ**



**గరుగుబిల్లి, మార్చి 3, మేజర్ న్యూస్ :** విజయవాడలో శాంతి యుతంగా మహా ధర్నా నిర్వహిస్తు న్న అంగన్వాడీలను బలవంతంగా అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం గరుగుబిల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్య దర్శి బివి రమణ మాట్లాడుతూ విజయవాడలో తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, పెరు గుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలను అరెస్టు చేసి నిర్బంధించడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వా మ్య దేశంలో తమ సమస్యలను పరిష్కరించమని డిమాండ్ చేయడం తప్పు ఎలా అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం ద్వారా అణిచివేయాలని చూడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అనేకమంది అంగన్వాడీలను విజ యవాడ చేరుకోకుండానే అడ్డు కున్నారని ఇది అత్యంత దుర్మార్గ మైన చర్యని విమర్శించారు.గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని, జీతాలు పెంచు తామని హామీ ఇచ్చారని ఆ హామీ లను అమలు చేయమని అడుగు తున్నారే తప్ప అదనంగా ఏమీ అడగడం లేదని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జీతాలు పెంచుకు నేందుకు సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం గత వారం రోజులుగా అనేక దశల వారి ఆందోళన చేపడు తున్న అంగన్వాడీ సమస్యలు పరిష్కారం పట్ల ఇంత నిర్లక్ష్యం సరైనది కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి తక్షణమే అంగన్వాడి టీచర్ల, హెల్పర్ల, మినీ వర్కర్ల జీతాలు పెంచాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని పెట్టిన కేసులను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.లేనియెడల అంగ న్వాడీల ఉద్యమం గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కొమరాడ ప్రాజెక్ట్ అధ్యక్షులు చింతాడ గౌరమ్మ, ఉపా ధ్యక్షులు ఎం.సావిత్రి, సత్యవతి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి

**– రాష్ట్ర అధ్యక్షులు ఈవి నాయుడు**



**పార్వతీపురం, మార్చి 3 (మేజర్ న్యూస్) :** దాదాపు 11 సంవత్సరాల నుండి అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇంతవరకు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వాలు మారినా బాధితులను పట్టించు కోవడం లేదని, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు విజయవాడ ధర్నా చౌక్ నందు అగ్రిగోల్డ్ కస్టమర్స్ & ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు జరుతున్నాయని అగ్రిగోల్డ్ కస్టమర్స్&ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.వి.నాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెంబలి శ్రీనివాసరావు, సాలాపు అనంతరావు తెలిపారు. 5వ తేది నుండి జరిగే నిరవధిక నిరాహార దీక్షలలో జిల్లాలోని ప్రతీ అగ్రిగోల్డ్ బాధితుడు తప్పక హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారానికై యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, అగ్రిగోల్డ్ యాజమాన్యపు కుటుంబ సభ్యుల పేరిట, వారి బినామీల పేర ఉన్న వేల కోట్ల ఆస్తులను వెంటనే అటాచ్ మెంట్ చేసుకొని, ప్రభుత్వమే అమ్మి డిపాజిట్ దారులకు చెల్లింపులు చేయాలని, డబ్బులు కట్టిన కస్టమర్ల ఆర్థిక ఒత్తిడులతో ప్రతి రోజూ చచ్చి బ్రతుకుతున్న అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణం డిపాజిట్లు ఇప్పించాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్ వద్ద 5వ తేదీ నుంచి నిర్వహిస్తున్న నిరవధిక నిరాహార దీక్షలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## సైనిక్ స్కూల్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో నిలిచిన

# ఏపి ఇనిస్టిట్యూట్ విద్యార్థుల అద్భుత ప్రతిభ




**లక్కవరపుకోట/ఎస్.కోట, మార్చి 3 (మేజర్ న్యూస్) :** ఎస్ కోట పట్టణం అలాగే కొత్త వలసలో వున్నా ఏపీ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు రెండు రోజులు క్రితం ఆదివారం వెలువడిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో ఏపీ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబర్చారు. 8వ తరగతి ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయి 3వ ర్యాంకు, 5వ తరగతి ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయి 16వ ర్యాంకును సాధించడంతో పాటు, అనేక మంది విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులను సాధించి ఇన్స్టిట్యూట్‌కు గౌరవాన్ని తెచ్చారు.అని ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ గణేష్ తెలిపారు ఈ సందర్బంగా అయన తమ విద్యార్థులకు వచ్చిన ర్యాంకు లను వివిరించారు.

**జాతీయ స్థాయి ర్యాంకులు :** కొల్లి ఓంకార్-400 మార్కులకు గాను 362 మార్కులు సాధించి జాతీయ స్థాయి 195వ ర్యాంకు కే.యోగానంద-300 మార్కులకు గాను 275 మార్కులు సాధించి జాతీయ స్థాయి 959వ ర్యాంకు సాధించారు అని అలాగే 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తమ మార్కులు సి.లాస్య-273 ఆర్.చైతన్య-267 ఏ.మోక్షిత్-266 జి.మోహన్ కృష్ణ-265 కే.కృతిన్-264 బండారు కీర్తన-263 ఎల్.బి.నితీష్ చంద్ర-261 డి.రిత్విక్-261 వై.శ్యామ్-260 ఆర్.విగ్నేష్-258డ ఏ.వంశీకృష్ణ-258 ఎన్. కీర్తన-257 జి.హార్శ్వంత్ రాజ గణేష్-250 రవీంద్ర ప్రధాన్ -248 ఎం. కావేరి-244 పి.భర ద్వాజ్-243 కే.కౌశిక్ నాయుడు-243 జి.వైదీవ్-233 ఎస్.బౌతిక్-232 పి.పునేష్-232 ఎం.జెన్వంత్-228 ఎన్.జస్వంత్-224 వచ్చాయి అని అదేవిధంగా 200కు పైగా మార్కులు సాధించిన 64 మందికి పైగా విద్యార్థులు ఉన్నారుఅని . 200 మార్కులు పైగా సాధించిన విద్యార్థులకు మన దేశంలోని ఏదో ఒక సైనిక్ స్కూల్‌లో ప్రవేశం పొందే అవకాశాలు ఉన్నాయని సంస్థ అయన తెలిపారు. జాతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సైనిక్ స్కూల్ కోరుకొండ మరియు సైనిక్ స్కూల్ కలికిరి వంటి ప్రతిష్టాత్మక సైనిక్ స్కూల్స్‌లో ప్రవేశ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ విజయంపై ఆయన సంతోసం వ్యక్తం చేశారు "విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావం వల్లే ఈ విజయం సాధ్యమైంది" అని పేర్కొన్నారు.

గత విద్యా సంవత్సరంలో 70కు పైగా విద్యార్థులు సైనిక్ స్కూల్ సీట్లు సాధించగా, ఈ విద్యా సంవత్సరంలో అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడం పట్ల సంస్థ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించింది.

# పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి - ఇంటి పన్ను బకాయి వసూళ్లను పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి**

**- ఉల్లిభద్ర,కొంకడివరం గ్రామ పంచాయతీల్లో పరిశీలన**



**గరుగుబిల్లి, మార్చి 3, మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీలో ఇంటి పన్ను బకాయిలు వసూళ్లకు సంబం ధించి గ్రామ పంచాయతీ కార్య దర్శులు దృష్టి సారించాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల పరిధి లోని ఉల్లిభద్ర, కొంకడివరం గ్రామ పంచాయతీల్లో మంగళవారం ఇంటి పన్ను బకాయి వసూళ్లను ఎంపీ డీవో జి.పైడితల్లి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటి పన్ను బకాయి వసూళ్లకు సంబంధించి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు, సలహాలను అందజేశారు.

అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ ఇంటి పన్ను చెల్లిం పులకు సంబంధించి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ పోర్టల్ ను ప్రారంభిం చడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయిల వసూళ్లను పారదర్శకంగా అదేవిధంగా సులభంగా చేయడానికి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకు వచ్చిన నేపథ్యంలో మొబైల్ ద్వారా ఆన్ లైన్ లో పన్ను చెల్లించవచ్చని ఎంపిడిఓ పైడితల్లి వెల్లడించారు.

స్వర్ణ పంచాయితీ పోర్టల్ ద్వారా ఇంటి పన్నును డిజిటల్ పద్ధతిలో చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను బకాయిలు వసూళ్లకు సంబం ధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య మును అధిగమించాల్సి ఉందని తెలిపారు.ఇంటి పన్ను బకాయి వసూళ్ల లక్ష్యమును అధిగమించని సంబంధిత గ్రామ పంచాయతీ కార్య దర్శులపై తగు చర్యలు తప్పవని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉల్లిభద్ర, కొంకడివరం గ్రామ పంచాయతీ కార్యదర్శులు సూరు కోటేశ్వరరావు, బొంతల వైకుంఠరావు, సచివాలయ సిబ్బంది పూడి మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ హియరింగ్ డే సందర్భంగా అవగాహన శబ్ద కాలుష్యంతో వినికిడి సమస్యలు : డిఎంహెచ్ఓ



**పార్వతీపురం, మార్చి3 (మేజర్ న్యూస్) :** పరిమితికి మించిన శబ్దాలు, ధ్వనులు వినడం ద్వారా వినికిడి సమస్యలు తలెత్తుతాయని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ప్రపంచ వినికిడి దినం సందర్భంగా ఆరోగ్య కార్యాలయంలో మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ మన నిత్య జీవన విధానం, శైలిలో వినికిడి జ్ఞానం ద్వారా మనం మాట్లాడటం, నేర్చుకోవడం, వినడం, ఆలోచనలు ఇతరులతో పంచుకోవడం, ప్రమాదాలు పసి గట్టడం వంటివన్నీ సాధ్యమవుతున్నాయని, కాబట్టి మన జ్ఞానేంద్రియాల్లో ఒకటైన చెవి ఆరోగ్యాన్ని, పనితీరును కాపాడుకోవడం ఎంతో ఆవశ్యకమని అన్నారు. నేటి సమాజంలో పరిమితికి మించిన ధ్వనులకు అలవాటు పడుతున్నారని, హెడ్ సెట్స్, ఇయర్ బడ్స్, డిజె సౌండ్స్, శృతి మించిన హారన్స్‌తో వినికిడి సమస్యలు తలెత్తుతాయన్నారు. శబ్ద స్థాయి 80 డెసిబెల్స్ కు మించకుండా ఉండటం చెవికి సురక్షితం అన్నారు.

కొన్ని హెచ్చరిక సంకేతాలతో వినికిడి సమస్యలు గుర్తించవచ్చు.తరచూ మరోసారి చెప్పండి అనడం,గొంతు పెంచి మాట్లాడటం, ఫోన్ వాడకం అనంతరం చెవిలో మోగుతున్నట్లు అనిపించడం, టీవీ లేదా మొబైల్ వాల్యూమ్‌ను పెంచుతూ ఉండటం.జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు కార్యక్రమంలో మాట్లాడుతూ అసంక్రమిత వ్యాదుల(చీజణ) నియంత్రణ కార్యక్రమాల్లో ఒకటైన వరల్డ్ హియరింగ్ డే ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొంది శబ్ద కాలుష్య నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. వినికిడి సమస్యలు తలెత్తకుండా పిల్లల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని,వినికిడి లోపంతో నేర్చుకోవడం,మాట్లాడటం పై ప్రభావం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.డి పి.ఓ డాక్టర్ టి. జగన్ మోహనరావు, డిఐఓ డా వై. విజయ్ మోహన్, ప్రోగ్రాం అధికారి డా. సూర్య కౌశిక్, కార్యాలయ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# లక్కవరపు కోటలో ప్రత్యేక పూజలు



**లక్క వరపు కోట, మార్చి 3 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండల కేంద్రంలో గల శ్రీ వీరభద్ర స్వామివారి దేవాలయంలో ఉదయం మంగళవారం సందర్బంగా 07.00 గంటల నుండి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో భక్తులు అభిషేకం, అర్చన నిర్వహించడం జరిగింది అలాగే సంగం వీధిలో గల గ్రామ దేవత , శ్రీ పట్టాలమ్మ వారి దేవాలయంలో ఉదయం 09.00 గంటల నుండి సామూహిక కుంకుమార్చన నిర్వహిం చారు. ఈ సందర్బంగా చంద్ర గ్రహణంపై అవగాహన కల్పించి ఆ సమయంలో ఏవిదంగా ఉండాలో శ్రీహరి శర్మ సూచనలు చేశారు (మధ్యాహ్నం 03.21 నుండి రాత్రి 06.49 వరకు) చంద్ర గ్రహణం ఉండటం వలన ఈ సందర్బంగా వీర భద్ర స్వామి వారి ఆలయం ఉదయం 11.00 గంటలకు మూసెవేసి రాత్రి 7.30 నుండి తెరవడం జరిగింది.

# సంతోషపురంలో పెద్ద ఎత్తున సిమెంట్ రహదారుల నిర్మాణం

**- గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి రాంబాబు వెల్లడి**

**- పంచాయతీ పరిధిలో తారు, సిమెంటు రహదారుల నిర్మాణం**







**గరుగుబిల్లి, మార్చి 3, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సంతోష పురం గ్రామ పంచాయతీ పరిధిలో సిమెంటు రహదారులు పక్కా కాలువలతో పాటు ఇదే పంచాయతీ పరిధిలో తారు రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సంతోషపురం గ్రామ పంచాయతీ అభివృద్ధికి కురుపాం నియోజక వర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తారు మరియు సిమెంట్ రహదా రులు తోపాటు పక్కా కాలువల నిర్మాణము నిమిత్తం పెద్ద ఎత్తున మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయ డం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ మరి యు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు) పేర్కొన్నా రు.ప్రస్తుతం సంతోషపురం గ్రామ పంచాయతీకి మంజూరు అయిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సంతోషపురం గ్రామ ఆర్ అండ్ బి రహదారి నుంచి తోటపల్లి గ్రామ సమీపంలోని సామిల్లు వరకు, అదేవిధముగా సంతోషపురం గ్రామ సచివాలయం నుంచి పిట్టలమెట్ట గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయ న్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా పలు వీధులలో సిమెం ట్ రహదారులు నిర్మాణముకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంజూరు చేయడం జరిగిందన్నారు. వేణుగో పాలస్వామి గుడి నుంచి జి చిట్టమ్మ లు ఇంటి వరకు 3 లక్షల రూపాయ లతో సిమెంట్ రహదారి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వేణుగోపాలస్వామి గుడి నుంచి నాగావళి నది వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం 3లక్షల రూపాయలు, మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి మంత్రబుడ్డి శ్రీనువాసరావు ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం 3 లక్షల రూపాయల నిధు లతో సిమెంట్ రహదారులు పక్కా కాలువలు నిర్మాణం చేపడుతున్నా మన్నారు.పి సీతయ్య ఇంటి నుంచి పి సింహాచలం ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం నాలుగు లక్షల రూపాయలు,అదే విధంగా పాత సంతోషపురం గ్రామం లో పెద్ద ఎత్తున పక్కా కాలువలు మరియు సిమెంట్ రహదారుల నిర్మాణం 14 లక్షల 70 వేల రూపా యలతో సిమ్మెంటు రహదారులు పక్కా కాలువల నిర్మాణం పనులు జరుగుతున్నాయని సర్పంచ్ అంబటి రాంబాబు తెలిపారు.ఇదే పంచా యతీ పరిధిలోని పిట్టలమెట్ట గ్రామంలో సిమెంట్ రహదారితో పాటు పక్కా కాలువల నిర్మాణం 6 లక్షల పదివేల రూపాయ లతో చేపడుతున్నామన్నారు.

# అరకులోయలో అంగన్వాడీల నిరసన ర్యాలీ

**అరకులోయ, మార్చి 3, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. విజయవాడ ధర్నా చౌక్ లో అంగన్వాడీ కార్యకర్తలను నాడు ప్రతిపక్ష నాయకుడు నేడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని,తమ న్యాయ పరమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడీలపై విచక్షణ రహితంగా విరుచుకుపడి అర్ధరాత్రి నాలుగు గంటలకు అరెస్టులు చేసి కేసులు బనాయించడంపై తీవ్రంగా ఖండిస్తూ ఇక్కడి అంగన్వాడీలు ఆందోళన చేపట్టారు. అరెస్టు చేసిన అంగన్వాడీలను బేసరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించి ధర్నా చేపట్టారు. అంతేకాకుండా మానవహారంగా ఏర్పడి పాలకులు,అధికారుల వ్యవహార తీరుపై నినాదించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకులు కొర్రా. లక్ష్మి, పాంగి. వెంకటలక్ష్మి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయడానికి ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పడంలో నారా చంద్రబాబునాయుడుకు వెన్నతో పెట్టిన విద్యగా వారు అభివర్ణించారు. దొంగలను, దారిదోపిడి దారులను, బందిపోట్లను కూడను అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడం లేదు కానీ రాత్రి వేళ మహిళలకు చట్ట విరుద్ధంగా పోలీసులు రోడ్డు మీద వీడ్చి అరెస్టులు చేయడం ఇంత మూర్ఖత్వం సరైనది కాదని వారు హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో మహిళల పట్ల కర్కసంగ వ్యవహరించడం సభ్య సమాజానికి సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26,000 రూపాయలు అమలు చేయాలని,అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అంటూ ఆదర్శంగా తీర్చిదిద్ది అంగన్వాడి పిల్లల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధతో పని చేస్తున్న అంగన్వాడీలను మోసగించడం సరైనది




కాదన్నారు. పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని అడుగుతున్న వారిపై కేసులు నమోదు చేయడం,అరెస్టులు చేయడమంటే రాష్ట్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. అద్దెలు చెల్లించలేక పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సాధ్యపడటం లేదని పలు పర్యాయాలు మంత్రులు, ముఖ్యమంత్రులకు విన్న విస్తున్న పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేసి మా న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాన్ని ఉదృతం చేస్తామని కొర్రా. లక్ష్మి,పాంగి. వెంకటలక్ష్మి హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా! అంగన్వాడీ కార్యకర్తల అరెస్టులను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. అంగన్వాడీల అరెస్టుకు వ్యతిరేకంగా అరకులోయలో నిర్వహించిన రాస్తారోకో,భారీ ర్యాలీకి సిపిఎం మండలశాఖ కార్యదర్శి కిండంగి. రామారావు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగీత, దురియా. లలిత, ఎస్. లలిత,పి. గోరమ్మ,బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ మాట్ పెరెల్‌స్టెయిన్ విడుదల చేసిన భారతీయ జ్ఞాన వ్యవస్థలపై పుస్తకం

**విశాఖఎడ్యుకేషన్, మార్చి 3, మేజర్‌న్యూస్:** విద్య మరియు ఆధ్యాత్మిక రంగానికి గణనీయమైన కృషి చేసిన ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్‌పై పుస్తకాన్ని ఈరోజు అమెరికాలోని ఇ క్యూ 4పీస్ వరల్డ్‌వైడ్ ఇంక్ అధ్యక్షుడు మాట్ పెరెల్‌స్టెయిన్, విద్యావేత్తలు, పండితులు మరియు విద్యార్థులు హాజరైన ప్రత్యేక సమావేశంలో అధికారికంగా విడుదల చేశారు. ఇ క్యూ 4పీస్ వరల్డ్‌వైడ్ ఇంక్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, శృతి శరణి రచించిన ఈ పుస్తకం, భారతదేశ ప్రాచీన జ్ఞాన సంప్రదాయాలలో పొందుపరచబడిన లోతైన తాత్విక, నైతిక మరియు శాస్త్రీయ కోణాలను అన్వేషిస్తుంది. ఈ రచన సమకాలీన ప్రపంచ సవాళ్లతో శాస్త్రీయ జ్ఞానాన్ని అనుసంధానించడానికి ప్రయత్నిస్తుంది, అంతర్గత శాంతి, విలువ ఆధారిత నాయకత్వం, భావోద్వేగ మేధస్సు మరియు స్థిరమైన జీవనం గురించి అంతర్దృష్టులను అందిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రొఫెసర్ మాట్ పెరెల్‌స్టెయిన్ నేటి వేగంగా మారుతున్న ప్రపంచంలో భారతీయ జ్ఞాన వ్యవస్థల యొక్క ప్రపంచ ఔచిత్యాన్ని నొక్కి చెప్పారు. వేదాంత, యోగా, జైన తత్వశాస్త్రం, బౌద్ధ ఆలోచన ఇతర ప్రవాహాలను కలిగి ఉన్న భారతదేశ ప్రాచీన సంప్రదాయాలు భావోద్వేగ స్థితిస్థాపకత, నైతిక పాలన సామరస్యపూర్వక సహజీవనం కోసం సమగ్ర చట్రాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. భారతీయ జ్ఞాన వ్యవస్థలు కేవలం చారిత్రక కళాఖండాలు మాత్రమే కాదని, ఒత్తిడి, సంఘర్షణ, పర్యావరణ అసమతుల్యత మరియు నైతిక దిక్కుతోచని స్థితి వంటి ఆధునిక సంక్షోభాలను పరిష్కరించగల జీవన సంప్రదాయాలు అని ఆయన హైలైట్ చేశారు. సంక్లిష్టమైన తాత్విక ఆలోచనలను విద్యార్థులు, విద్యావేత్తలు మరియు విధాన రూపకర్తలకు ఒకే విధంగా అందుబాటులోకి తీసుకురావడానికి పుస్తకం చేసిన ప్రయత్నాన్ని ప్రొఫెసర్ పెరెల్‌స్టెయిన్ ప్రత్యేకంగా అభినందించారు. రచయితలను అభినందిస్తూ, విద్య మరియు శాంతి అధ్యయనాలతో ఆధ్యాత్మికతను అనుసంధానించడంలో డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ తన నిరంతర మేధోపరమైన కృషి మరియు నాయకత్వాన్ని ప్రొఫెసర్ పెరెల్‌స్టెయిన్ ప్రశంసించారు. శృతి సారణి తన పండిత స్పష్టత మరియు భారతీయ జ్ఞానాన్ని నిర్మాణాత్మక మరియు ఆచరణాత్మక పద్ధతిలో ప్రదర్శించడంలో నిబద్ధతను కూడా ఆయన ప్రశంసించారు. డాక్టర్ అభిషేక్ తన సంక్షిప్త వ్యాఖ్యలలో, భారతదేశ కాలాతీత జ్ఞాన సంప్రదాయాలను ప్రధాన స్రవంతి విద్యలో తిరిగి ప్రవేశపెట్టే దృక్పథంతో ఈ పుస్తకం వ్రాయబడిందని పేర్కొన్నారు. భారతీయ జ్ఞాన వ్యవస్థలు మేధో వికాసాన్ని మాత్రమే కాకుండా వ్యక్తిత్వ నిర్మాణం మరియు అంతర్గత పరివర్తనను కూడా ప్రోత్సహిస్తాయని ఆయన నొక్కి చెప్పారు.



## చిన్న తరహా పరిశ్రమలకు శిక్షణ తరగతులు

**అనందపురం, మార్చ్ 3, మేజర్‌న్యూస్:** చిన్న తరహా అభివృద్ధిపరిశ్రమలు ఆధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ గురజాడ విజయనగరం నిర్వహిస్తున్న ఎంటర్ పెన్యూర్ షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కు చెందిన 30 మంది విద్యార్థులు పైతాన్ ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ శిక్షణ పొందారు ఈ కార్యక్రమం ఫిబ్రవరి 16 నుండి మార్చి 11 వరకు నిర్వహించబడుతుందని విద్యార్థులకు ప్రాక్టికల్ నైపుణ్యాలు హాండ్స్ అండ్ అనుభవం పరిశ్రమకు అనుగుణమైన సామర్థ్యాలను అందిస్తుందని తెలిపారు. పురోగతిని సమీక్షించి భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో శ్రీ విజయత రెడ్డి రాజారావు డైరెక్టర్ సభ్యులు కళాశాలను సందర్శించారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసే ఆవిష్కరణలు తీసుకురా ముందుకు సాగాలని పేర్కొన్నారు సంస్థ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ శంభు ప్రసాద్, అభివృద్ధికి తోడ్పడినందుకు ధన్యవాదాలు తెలిపారు.



## అంగన్వాడి టీచర్ల అరెస్టుపై నిరసన..

: సిఐటియు..




**దుంబ్రిగుడ, మార్చి 03, మేజర్‌న్యూస్:** అంగన్వాడి టీచర్ల అరెస్టుపై నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం అరకు సంత బయలులో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు పోతురాజు మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు విజయవాడలో నిరసన వ్యక్తం చేస్తుంటే వారిని అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని చెప్పారు. అంగన్వాడీ టీచర్లు అనేక ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నప్పటికీ కూడా ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం సరికాదన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఒక్కొక్క అంగన్వాడి టీచర్కు 20వేల రూపాయలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని పోరాటం చేస్తున్న అంగన్వాడి టీచర్లకు అరెస్టు చేయడం సరికాదని చెప్పారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో తీవ్ర ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతా వారోత్సవం..

– పెందుర్తి పోలీసుల అవగాహన కార్యక్రమం

– బాలికల వసతిగృహంలో పోలీసుల చైతన్య యాత్ర




**పెందుర్తి, మేజర్‌న్యూస్:** మహిళా భద్రతా వారోత్సవం--2026 కార్యక్రమాల భాగంగా పెందుర్తి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో మంగళవారం మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో, మహిళా సబ్--ఇన్‌స్పెక్టర్ పి. లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. బాలికలకు మహిళా భద్రతపై చట్టపరమైన హక్కులు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ పై స్పష్టమైన అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే “శక్తి యాప్” వినియోగం, సైబర్ భద్రతా జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. ఏదైనా వేధింపులు లేదా అనుచిత ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా తక్షణమే ఫిర్యాదు చేయాలని, పోలీస్ సహాయం అందుబాటులో ఉంటుందని అధికారులు భరోసా కల్పించారు. విద్యార్థినులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ చర్చలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా సాగాయి. కార్యక్రమానికి విద్యార్థినుల నుంచి మంచి స్పందన లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి చైతన్య కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

# సాగర్ నగర్ లో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలి



**సాగర్ నగర్, మార్చ్ 3, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 8వ వార్డు అధ్యక్షులు శ్రీ శాఖరి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సాగర్ నగర్ ప్రాంతలో ప్రత్యేక ఉద్యమి సభ్యత్వ నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యమి సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు, పార్టీ లో నాయకత్వం మరియు వారి ఎదుగుల మరియు పార్టీ సభ్యులకు పార్టీ ఇస్తున్న భరోసాలను సవివరంగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ కృష్ణయ్య, 8వ వార్డు ఉపాధ్యక్షులు కొర్రయి అనిల్ కుమార్, రవితేజ రేగులగెడ్డ, డెక్కాటి అప్పలరెడ్డి, గుంటుబోయిన నరసింగరావు (నాయుడు), గాడి వెంకటేష్, బాలి వెంకటరావు, జగన్నాథ మధు, రాంబాబు పాల్గొనారు.

## చిన్నారుల భవిష్యత్తుకు ముందస్తు పరీక్షలు కీలకం

**– డాక్టర్ వినయ్ కుమార్**



**ఆరిలోవ, మార్చి 3, మేజర్‌న్యూస్:** మార్చి 3న జరుపుకునే ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా డబ్ల్యూహెచ్ఓ ఈ సంవత్సరం సమాజాల నుంచి తరగతి గదుల వరకు -- ప్రతి చిన్నారికి వినికిడి సంరక్షణ" అనే ఇతివృత్తాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్‌కు చెందిన ఈ ఎన్ టి నిపుణులు డాక్టర్ టి. వి. వి వినయ్ కుమార్ చిన్నారులకు తొందరగా వినికిడి పరీక్షలు చేయాలని సూచించారు. వినికిడి లోపం ఆలస్యంగా గుర్తిస్తే మాటల అభివృద్ధి, చదువు, భావోద్వేగ స్థితి, సామాజిక నైపుణ్యాలపై దీర్ఘకాల ప్రభావం పడవచ్చని ఆయన తెలిపారు. పిలిచినప్పుడు స్పందించకపోవడం, మాటలు స్పష్టంగా రాకపోవడం, అసాధారణ నిశ్శబ్దం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. సమయానికి గుర్తించి చికిత్స, హియరింగ్ ఎయిడ్స్, కోక్లియర్ ఇంప్లాంట్స్, స్పీచ్ థెరపీ ద్వారా పిల్లల విద్యా, సామాజిక అభివృద్ధి మెరుగుపడుతుంది. ప్రతి శిశువుకూ వినికిడి స్క్రీనింగ్ తప్పనిసరి చేయాలని మెడికవర్ హాస్పిటల్స్ పిలుపునిచ్చింది.

## గ్రామీణ వైద్యుల విలీనంపై కమిటీ ఏర్పాటు హర్షణీయం

**– గ్రామీణ వైద్యుల జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ నాయుడు**



**ఆరిలోవ, మార్చి 3, మేజర్‌న్యూస్:** గ్రామీణ వైద్యుల విలీనం అం శంపై ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం హర్షణీయమని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జాతీయ ఉత్తరాంధ్ర జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం అందిస్తున్నప్పటికీ గుర్తింపు లభించలే దన్నారు. 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం లో జీఓ 429తో కమ్యూనిటీ పారామెడిక్స్ గుర్తిం పు ఇచ్చి శిక్షణ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్ఎంపీలు, పీఎంపీల విలీనం అంశంపై చట్టపరమైన, రాజ్యాంగపరమైన అం శాలను పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

# ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ బెస్ట్ ఫిజిక్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

**– హాజరయిన 509 మంది క్రీడాకారులు – పాల్గొంటున్న 115 విశ్వవిద్యాలయాల**



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బెస్ట్ ఫిజిక్ చాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి మాట్లాడుతూ విభిన్న రాష్ట్రాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా ఇటువంటి జాతీయ స్థాయి క్రీడా ఉత్సవం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. శరీర ధారుఢ్య పోటీలకు హాజరైన క్రీడాకారులు తమ పూర్తి సామర్థ్యాలను ప్రదర్శించాలన్నారు. పతకాలు సాధించడంతో పాటు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండటం, మీ ప్రయాణం ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలవడం ఎంతో ప్రధానమని సూచించారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా వైవిధ్యమైన క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూకు మరింత సంతోషాన్ని అదిస్తుందన్నారు. ఇక్కడకు వచ్చిక క్రీడాకారుల కఠోర సాధన, క్రమశిక్షణను అభినందించాలన్నారు. ఇక్కడకు వచ్చిన ప్రతీ క్రీడాకారుని అవిరళ కృషిని గుర్తించి, ప్రోత్సహిస్తామన్నారు. శరీర ధారుఢ్యంతో పాటు మానసిక సామర్థ్యం కూడా ఎంతో ప్రధానమన్నారు. క్రీడలో పాల్గొనే ప్రతీ వ్యక్తి ఒక చాంపియన్‌తో సమానమన్నారు. విజయాన్ని సానుకూలంగా తీసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అత్యుత్తమ ప్రమాణాలతో ఈ పోటీలను నిర్వహిస్తామన్నారు. ఆత్మస్థైర్యంతో ముందడుకు వేయాలన్నారు. ఏయూ శతాబ్ధి ఉత్సవాలలో ఇది ఒక అపురూప ఘట్టంగా నిలుస్తుందన్నారు. ఏఐయూ అబ్జర్వర్ డాక్టర్ కౌకబ్ అజీమ్ మాట్లాడుతూ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఆధ్వర్యంలో క్రీడలను పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తోందన్నారు. విజయాన్ని సెలబ్రేట్ చేసుకోండి...అపజయం నుంచి పాఠాలు నేర్చుకుని, విజేతలుగా మారండి అని హితవు పలికారు. క్రమశిక్షణ, నిబద్ధత కలిగి ఉండే విజయం సాధ్యపడుతుందన్నారు. క్రీడాకారులు సహనంతో తమ ప్రయాణాన్ని కలిగి ఉండాలన్నారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగడం ఎంతో ప్రధానమన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆల్ ఇండియా యూనివర్శిటి బాడీ బిల్డింగ్ పురుషుల పోటీలు కు దేశ వ్యాప్తంగా 115 యూనివర్శిటీల నుంచి 509 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్శిటీల నుంచి 155 మంది జట్టు మేనేజర్స్, కోచ్ లు హాజరయ్యారు. ఎనిమిది విభాగాలలో పతకాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మిని సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.గురునాధ రావు, ఏఐయూ అబ్జర్వర్ డాక్టర్ కౌకబ్ అజీమ్, విశాఖ బిల్డర్స్ అసోసియేషన్ చీఫ్ పేట్రన్ కె.వేణుగోపాల్, ఏయూ విశ్రాంత బాడిబిల్డింగ్ కోచ్ డాక్టర్ ఆర్.వి.ఎన్ రత్నాకర్ తదితరులను సత్కరించారు. ఈ సందర్భంగా మిస్టర్ ఆల్ ఇండియా ట్రోఫీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.సీతామాణిక్యం, ఎం.వి.ఆర్ రాజు, పద్మశ్రీ, ప్రొఫెసర్ జాలాది రవి, క్రీడా విభాగాధిపతి ఆచార్య ఏ.పల్లవి,జూతీశీటవ పలువురు డీన్‌లు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా పై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**– మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు**



**విశాఖపట్నం, మార్చి 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13 వార్డు శ్రీకృష్ణాపురంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు. 26, 27 లలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న కోదూరు రమణ అనే వ్యక్తి జీవీఎంసీ నుండి ఎటువంటి ప్లాన్ అప్రూవల్స్ పొందకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నాడు. తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి జి.వి.ఎం.సి. జోన్, 3 బి కి పన్ను కూడ కడుతున్నారు.ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ఇతను చేస్తున్న అక్రమాలపై ఇప్పటి వరకు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఈ సర్వే నెం. 26, 27 లలో ప్రభుత్వ నీటి మనుగడ భూములు, భూమి కబ్జా చట్టం 1905 ప్రకారంగా ప్రభుత్వ ఉద్యోగి భూమిని అక్రమంగా కబ్జా చేస్తే సెక్షన్-6 ప్రకారంగా 3 సంవత్సరాలు వరకు జైలు శిక్ష వేయాలి.సెక్షన్-7 ప్రభుత్వ ఉద్యోగి భూమిని అక్రమంగా కబ్జా చేస్తే ఆ భూమిని ప్రభుత్వం తీసుకోవచ్చు.సెక్షన్-8 ప్రభుత్వ ఉద్యోగి భూమిని కబ్జా చేస్తే ఆ వ్యక్తి పై విభాగపు చర్యలు తీసుకోవాలి.అందువలన ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న కోదూరు రమణపై క్రిమినల్ చర్యలు తీసుకొన వలసిందిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దద్దిమికోటేశ్వరరావు కలెక్టర్ హరేందిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కు వినతి పత్రాన్ని పి జి ఆర్ ఎస్ ద్వారా అందజేశారు.

# మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

**– వివిధ కేసుల త్వరిత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

**విశాఖ క్రైం, మేజర్‌న్యూస్:** ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు విశాఖ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని న్యాయ స్థానాల్లో ఈ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగనుంది. ఈ లోక్ అదాలత్‌లో పెండింగ్ సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకింగ్ వ్యవహారాలు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక వివాదాలు, కుటుంబ తగాదాలు విడాకులు కేసులు కాకుండా, పౌరహక్కులకు సంబంధించిన వివాదాలు మరియు రాజీ పడగలిగే క్రిమినల్ కేసులు పరిష్కరించబడనున్నాయి.లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే, కోర్టు ఫీజు తిరిగి పొందే అవకాశం ఉండటంతో పాటు తక్కువ సమయంలో న్యాయం లభిస్తుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కోరారు. వివరాల కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా కోర్టు ప్రాంగణం, విశాఖపట్నం ను సంప్రదించవచ్చు. ఫోన్ నెంబర్లు: 0891-2560414, 2575046. ఇమెయిల్ ద్వారా కూడా వివరాలు తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలకు న్యాయం చేరువ చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని అధికారులు విజ్ఞప్తి. లోక్ అదాలత్ రిస్కారం కు తోడు ..సీపీ శంఖబత్ర బాగ్చి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు ఈ నెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని నగర పోలీసు కమిషనర్ తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద పరిహారం, బ్యాంకు రికవరీ, కుటుంబ వివాదాలు వంటి రాజీ సాధ్యమైన కేసులు పరిష్కరించబడనున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కోర్టు కేసులను సుదీర్ఘంగా కొనసాగించకుండా రాజీ మార్గాన్ని ఎంచుకుంటే సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని సూచించారు. లోక్ అదాలత్ సందర్భంగా కోర్టు ప్రాంగణాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, కేసులకు సంబంధించిన వ్యక్తులకు సమాచార చేరవేత వంటి అంశాల్లో పోలీసు శాఖ సమన్వయంతో పనిచేస్తుందని కమిషనర్ తెలిపారు. అవసరమైన చోట ప్రత్యేక సహాయ డెస్కులు ఏర్పాటు చేసి ప్రజలకు మార్గదర్శనం చేయనున్నట్టు వెల్లడించారు. న్యాయ వ్యవస్థకు ప్రజల విశ్వాసం మరింత పెరగాలంటే ఇలాంటి కార్యక్రమాలు సఫలీకృతం కావాలని, అందరూ ముందుకు వచ్చి లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పోలీసు కమిషనర్ శంఖబత్ర బాగ్చి పిలుపునిచ్చారు.

# 40 వసంతాల విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, కళాభారతి




**విశాఖ కల్చరల్, మార్చ్ 3, మేజర్‌న్యూస్:** విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ కళాభారతి స్థాపించి 40 వసంతాలు అయింది. రాముల వారి అలాగే త్యాగరాజ స్వామి భక్తుడైన సుసర్ల సూర్య భగవత్ శంకర శాస్త్రి గారు సంకల్పం విశాఖపట్నంలో ఒక సాంస్కృతిక కేంద్రం ఉండాలని అది నెరవేర్చే దిశలో సి.ఎస్.ఎన్. రాజుగారు, ఐతీ. గోపాల్ శాస్త్రి గారు, డివి సుబ్బారావు గారు, సీతారామయ్య గారు, జోగారావు గారు ఇలాంటి పెద్దలు ట్రస్టుగా ఏర్పడి నిర్మించిన కళాక్షేత్రమే ఈ కళాభారతి. అప్పటినుంచి ఇప్పటి వరకు కొన్ని వేల కచేరీలు, నృత్య కార్యక్రమాలు, నాటకాలు, సాహితీ కార్యక్రమాలు, హరికథలు, బుర్రకథలు, త్యాగరాజ ఉత్సవాలు ఈ వేదికపై నిర్వహించడం జరిగింది. భారతరత్న లు, పద్మ విభూషణలు, పద్మభూషణలు, పద్మశ్రీలు, సంగీత కళానిధులు, ఇంకా ప్రపంచవ్యాప్తి చెందిన ప్రఖ్యాత కళాకారులు ఈ వేదికపై ప్రదర్శనలు ఇచ్చి విశాఖపట్నం ని కళాభారతి ద్వారా కళలకి కేంద్రం అయింది. విశాఖ వాసులందరికీ అటువంటి కళాకారుని పరిచయం చేసే భాగ్యం కళాభారతి ట్రస్ట్ వారికి దక్కింది అని నేటి సభకు అధ్యక్ష వహించిన కళాభారతి కార్యదర్శి శ్రీరామదాస డాక్టర్ గుమ్ములూరి రాంబాబు అన్నారు. నేటి ముఖ్య అతిథి ప్రముఖ గాత్ర విధ్వంసరాలు డాక్టర్ పంతుల రమ మాట్లాడుతూ కళాభారతి వేదిక చాలా గొప్పదని ఈ వేదికపై ప్రదర్శనలు ఇవ్వడానికి ప్రతి ఒక్క కళాకారుడు అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటారని ఎంతోమంది పెద్ద కళాకారులు ఈ వేదికపై ప్రదర్శించి విశాఖ వాసులందరికీ వారి కార్యక్రమాలను చూసే అవకాశం కళాభారతి ద్వారా అందరికీ దక్కిందని ఇలాంటి సంస్థ విశాఖలో ఉండడం విశాఖకే గర్వకారణమని కొనియాడారు. ఇక్కడ జరిగే కార్యక్రమాలన్నీ అత్యున్నత స్థాయిలో ఉండడం గమనార్హం అని అన్నారు. కార్యక్రమానికి ముందుగా ట్రస్టీడ కార్యదర్శి శ్రీరామదాస డాక్టర్ గుమ్ములూరి రాంబాబు, ముఖ్య అతిథి డాక్టర్ పంతుల రమ, కోశాధికారులు పైడా కృష్ణ ప్రసాద్, సుసర్ల రామ్ గోపాల్, పంతుల నర్సింగరావు గార్లు జ్యోతి ప్రకాశనం చేసి శుభారంభం చేశారు. ముందుగా ప్రతి ఏడూ వర్ధమాన కళాకారులకు ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నామని ఇది వరలో ఈ ప్రోత్సాహక బహుమతులు పొందిన వారు ఇప్పుడు చాలా పెద్ద స్థాయి కళాకారులు అవడం చాలా ఆనందంగా ఉందని డాక్టర్ రాంబాబు అన్నారు. ఈ సంవత్సరం గాత్రంలో ఇద్దరికీ, కూచిపూడి లో ఒకరికి, భరతనాట్యంలో ఒకరికి, వయాలిన్ లో ఒకరికి, మృదంగంలో ఒకరికి, వీణలో ఒకరికి, ప్రోత్సాహక బహుమతులు అతిథులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. తర్వాత జరిగిన సీతారాముల కళ్యాణ హరికథ ప్రముఖ భాగవతారిణి కాళ్ల నిర్మల అత్యంత శ్రావ్యంగా త్యాగరాజ స్వామి కీర్తనలు గానం చేస్తూ దశరథ మహారాజు 60 వేల సంవత్సరాలు రాజ్యపాలన చక్రవర్తిగా చేసి సంతానం లేక విచారిస్తున్న సమయంలో ఋషుల ఆదేశం మేరకు అశ్వమేధ యాగం, పుత్రకామేష్టి యాగం నిర్వహించి తద్వారా ఫలించిన పాయసాన్ని ముందుగా సగభాగం కౌసల్యకు మిగిలిన సగభాగంలో సగం సుమిత్రకు ఆ మిగిలిన సగం లో సగం కైకేయకు సుమిత్రకు దశరథుడు ఇవ్వడం జరుగుతుంది. కాలక్రమేణా సుమిత్ర శ్రీ రాముని, సుమిత్ర లక్ష్మణ శత్రుఘ్నులను, కైకేయి భరతుని జన్మనిస్తారు. ఇంకొక వైపు జనక మహారాజుకి భూమి దున్నుతుండగా సీతమ్మవారు జన్మనిస్తారు. సీతమ్మ 5,000 మంది సైనికులు కూడా కదల్చలేని శివధనస్సుని అవలీలగా చిటికెన వేలుతో కదిపి ఆ పెట్టె కిందకి వెళ్లిన బంతిని తీసుకుంటుంది. అది చూసి జనక మహారాజు మిగతావారు అందరూ ఆశ్చర్యచకితులైతారు. జనక మహారాజు శపథం చేస్తూ ఎవరైతే ఈ ధనస్సుని ఎక్కుపెట్టగలరో వారికే సీతను ఇచ్చి వివాహం చేస్తానని ప్రకటిస్తాడు. ్వయంవరం నాడు ఎందరో రాజులు వచ్చి కనీసం దాన్ని కదపనైనా కదపలేక భంగపడతారు. అప్పుడు దశకంఠుడు రావణాసురుడు ఇదంత పాటి అని అవహేళన చేస్తూ ముందు చిటిక వేలు తర్వాత మొత్తం చెయ్యి, రెండు చేతులు ఇలాగ బలమంతా పెట్టి ప్రయత్నించి ఎత్తలేక కిందపడి అవమానపడి వెళ్ళిపోతాడు. అప్పుడు విశ్వామిత్రుడు వారితో ఉన్న రాముడు వైపు చూసి సౌంజ్ఞ చేయగా రాముడు ఆ ధనుష్ను కి ప్రదక్షిణ చేసి నమస్కరించి అవలీలగా ఎక్కుపెట్టి వింటిని ఎక్కుపెట్టే లోపల అది విరిగిపోతుంది. తక్షణమే జనక మహారాజు సీతమ్మ పిలిచి వరమాలను రాముడికి వేయిస్తాడు. దశరథ మహారాజు మిగతా ముగ్గురు , వశిష్ట మహర్షి జనక మహారాజు రాజ్యానికి విచ్చేసి నలుగురు కుమార్తెలకు నలుగురు కుమారులను ఇచ్చి అంగరంగ వైభవంగా వివాహాన్ని జరిపిస్తారు. ఈ ఘట్టాలన్నీ కళ్ళకు కట్టినట్టుగా చాలా అద్భుతంగా గానం చేసి హరికథగా చెప్పిన నిర్మల గారిని అతిథులు ప్రేక్షకులు కరతాల ధ్వనులతో మెచ్చుకున్నారు. గ్రహణం రోజున రామాయణ భారత భాగవతాలు పారాయణ గాని మంత్ర జపాలు గాని ఇలాంటి మంచి కథ కాలక్షేపాలు గాని చేయాలి అని శాస్త్రం చెబుతున్నది. అందుకు అనుగుణంగా కళాభారతి ఈ రోజున హరికథ కాలక్షేపం ఏర్పాటుచేసి అందరికీ పుణ్యం వచ్చేటట్టు చేయడం జరిగిందని అధ్యక్షులు తెలిపారు. హరికథ అనంతరం వడపప్పు, పానకం, ఇంకా ప్రసాదాలు భోజన రూపేనా అందరికీ ఏర్పాటు చేసినందున అందరూ ప్రసాదాలు తీసుకొని ఆనందంగా ఇంటికి వెళ్లారు.

## రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య వైస్ చైర్మన్గా పేర్ల భాస్కరరావు



**విశాఖపట్నం, మార్చ్ 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య వైస్ చైర్మన్ గా విశాఖపట్నం కి చెందిన పేర్ల భాస్కరరావుని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. విజయవాడ అరండల్ పేట లోని ఏపీ విపత్తుల స్పందన అగ్నిమాపిక అధికారి కార్యాలయంలో 29 జిల్లాల వినియోగదారుల సంఘాల సమైక్య నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఇందులో పేర్ల భాస్కరరావు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికపై జిల్లా వినియోగదారుల సంఘాల సమైక్య చైర్మన్ సురేష్ కుమార్,మరియు కార్యదర్శిగా బమ్మిడి శివకుమార్ మరియు గౌరవ అధ్యక్షులు నాగేశ్వరరావు గారు మరియు సీనియర్ నాయకులు సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పంపాన వెంకటేశ్వరరావు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య ఆర్గనైజింగ్ సెక్రటరీగా విశాఖపట్నం కు చెందిన పంపాన వెంకటేశ్వరరావు గారిని ఎన్నిక చేశారు ఈయన ఎన్నికపై పలువురు సంఘ నాయకులు మరియు అభిమానులు అభినందన తెలియజేశారు.

# శ్రీనివాస కళ్యాణం గోడ పత్రిక ఆవిష్కరణ

**విశాఖపట్నం, మార్చ్ 3, మేజర్‌న్యూస్:** ఆధునిక సమాజానికి ఉపయోగపడే విధంగా ఎన్నో ఆధ్యాత్మిక సామాజిక ధార్మిక కార్యక్రమాలు ఉచితంగా పలు సాంస్కృసి తిక కార్యక్రమాలను సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మహిళలను ఆధ్యాత్మిక ప్రపంచం వైపు నడిపిస్తూ సనాతన ధర్మ ప్రచారానికి తమ వంతు కృషి చేస్తున్న శ్రీ వెంకట అన్నమాచార్య సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం గురజాడ కళాక్షేత్రం మార్చ్ 9వ తారీఖున నిర్వహించే శ్రీనివాస కళ్యాణశీ మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను నేడు విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వీ.భరత్ గారి చేతుల మీదుగా మరియు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు గారు మేయర్ శ్రీనివాస గారు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రవేశం ఉచితమని కార్యక్రమాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం తో పాటు ప్రతిభావంతులైన మహిళలకు ప్రతిభా పురస్కారాలు మహిళలకు విభిన్న సాంప్రదాయ పోటీలు ఉచిత బహుమతులు కూడా ఉంటాయని ఈ సందర్భంగా అన్నమాచార్య సేవ ట్రస్ట్ చీఫ్ డైరెక్టర్ శ్రీమతి సునీత కొటారి తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మానేపల్లి లక్ష్మీ, పలివెల విజయ పాల్గొన్నారు.



# 77 వార్డులో రూ. 7.5 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశాఖపట్నం, మార్చ్ 3, మేజర్‌న్యూస్:** నగరాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన అగనంపూడి జోన్ 77 వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో సుమారు రూ. 7.5 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వార్డ్ కార్పొరేటర్ బట్టు సూర్య కుమారి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం పరిధిలో అగనంపూడి జోన్ 77 వ వార్డులోని దువ్వాడ, పెట్టవానిపాలెం, ఇస్లాంపేట, మస్కాన్ దొడ్డి, మారదాసరిపేట పేట, పెదపాలెం, నమ్మిదొడ్డి, బొరుసువానిపాలెం, గొరుసు వానిపాలెం, లక్ష్మీ నగర్, పిలకవానిపాలెం, నక్కవానిపాలెం, తదితర ప్రాంతాలలో సుమారు రూ. 750.07 లక్షల వ్యయంతో తారు రోడ్ల నిర్మాణం, సీసీ రోడ్లు,సిసి కల్వర్టు, సిసి కాలువలు మొదలైనవి జీవీఎంసీ నిధులతో పెందుర్తి శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేసామన్నారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పెందుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులను సమదృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి నియోజవర్గం అగనంపూడి జోన్ 77 వ వార్డులో సుమారు 7. 50 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో , జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, పలువురు కూటమి నాయకులైన పి కనకారెడ్డి, శంకర్రావు, చిట్టిబాబు, పైడి రెడ్డి, రమణ, మంత్రి రవి, నూకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ షోర్ పవర్ సిస్టమ్ ప్రారంభం



**విశాఖపట్నం, మార్చ్ 3, మేజర్‌న్యూస్:** రూ. 5.4 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 1000 కేవీఏ సామర్థ్యంతో కూడిన లో వోల్టేజ్ షోర్ పవర్ సిస్టమ్ సౌకర్యాన్ని ఈక్యూ-1 బెర్త్ వద్ద పోర్ట్ చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు మంగళవారం ప్రారంభించారు. ఈ సదుపాయాన్ని రోమాస్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు సంస్థ సహకారంతో ఏర్పాటు చేశారు. 'హరిత్ సాగర్' కార్యక్రమం కింద మరియు గ్రీన్ ఇనిషియేటివ్‌లకు ప్రాధాన్యతనిస్తూ, పర్యావరణ హిత పోర్ట్ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు వీపీఏ ఈక్యూ-1 బెర్త్ వద్ద షోర్ పవర్ సదుపాయాన్ని ఏర్పాటు చేసింది. ఇది పోర్టులో అల్టర్నేట్ మారిటైమ్ పవర్ దశలవారీ అమలులో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలుస్తోంది. నౌకల నుంచి వెలువడే ఉద్గారాలను తగ్గించేందుకు మరియు పర్యావరణ పనితీరును మెరుగుపరచేందుకు వీపీఏ సుస్థిర ఇంధన మౌలిక సదుపాయాలను సమన్వయం చేస్తోంది. ఈ షోర్ పవర్ ప్రాజెక్ట్ రెండు దశల్లో అమలు అవుతోంది --- విద్యుత్ మౌలిక సదుపాయాల ఏర్పాటు మరియు తగిన కేబుల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ స్థాపన. ఈ ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వ 'హరిత్ సాగర్' మార్గదర్శకాలకు అనుగుణంగా తక్కువ ఉద్గారాలు కలిగిన, పర్యావరణ హిత పోర్ట్ వ్యవస్థ వైపు వీపీఏ వేస్తున్న అడుగులలో కీలక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి రోష్నీ అపరాంజి, ఐఏఎస్, డిప్యూటీ చైర్‌పర్సన్, వీపీఏతో పాటు విభాగాధిపతులు పాల్గొన్నారు.

## జీతాలు పెంచాలని కోరుతూ అంగన్వాడీ లు ధర్నా



**కొత్తూరు మార్చి 03(మేజర్ న్యూస్ ):** అంగన్వాడీ ల సమస్యలు తో సహా జీతాలు పెంచాలని కోరుతూ మంగళవారం స్థానిక నాలుగు రోడ్లు జంక్షన్ లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిటు నేత పనస రమేష్ నాయకత్వం వహించారు అంగన్వాడీ ల సమస్యలు పరిష్కారం కోసం విజయవాడ లో నిర్వహించిన మహా ధర్నా లో అంగన్వాడీల పట్ల రాష్ట ప్రభుత్వం దాష్టిక చర్యలు చేపట్టి అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు రమేష్ వెల్లడించారు. గత ఏడు సంవత్సరాలనుండి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అధికారం రాకముందు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి నేటివరకు జీతాలు పెంచలేదని ఆందోళన కారులు అన్నారు. దేశమంతా పోషణ ట్రాకర్ ఒకే యాప్ ఉంటే మన రాష్టం లో ఎందుకు పెట్టడం లేదన్నారు.ప్రధాన మంత్రి మాతృ వందనం కొత్త పథకం అంగన్వాడీ లకు అప్పగించరాదనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు హేమలత , లక్ష్మి , అమ్మాయమ్మ ,ధనలక్ష్మి , బోడెమ్మ , నిర్మల , రాజేశ్వరి , అనురాధ , నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్. వి.ఆర్" డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



**నరసన్నపేట మార్చి 3 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం ప్రసాదరావు తెలియజేశారు. నిరుద్యోగులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సిఐఐ మోడల్ కెరీర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ 27 కంపెనీలతో నరసన్నపేట ఎల్వీఆర్ డిగ్రీ కాలేజీ ఆవరణలో 05/03/26 (గురువారం) మెగా జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. 10వ తరగతి నుండి ఎంటెక్ వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు. ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు పొందేందుకు 10వ తరగతి,ఇంటర్,ఐటిఐ, డి. ఫార్మసీ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, ఎం.టెక్, ఎంబీఏ చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కళాశాల సెక్రెటరీ శ్రీమతి లక్ష్మి ప్రసన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. ప్రసాదరావు, ఏ.డి, అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాతోనే ఉజ్వల భవిష్యత్తు




**కోటబొమ్మాళి, మార్చి 3, మేజర్ న్యూస్:** క్రమశిక్షణతో విద్య అభ్యసించిన ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు. మంగళవారం ఎత్తులపాడు పంచాయతీ పరిధిలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలోని వార్షికోత్సవం,10వ తరగతి విద్యార్థుల విడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యపైనే కాకుండా క్రీడలు పైన కూడా దృష్టి సారిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ విద్యార్థులపై ఉండాలని ఆయన అన్నారు. వారికి అవగాహన లేని చదువులపై పెట్టి వారి భవిష్యతును పాడుచేయవద్దనని ఆయన కోరారు.పోటీ ప్రపంచంలో విద్యార్థుల ఎంచుకన్న విద్యవైపే ప్రోత్సాహం ఉండాలన్నారు. పాఠశాలను ఈ స్థాయికి తీసుకువచ్చిన యాజమన్యానికి ఆయన అభినందించారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలగాన గణపతిరావు, పాఠశాల ముఖ్య సలహాదారు గురువెల్లి అప్పన్న, కరస్పాడెంట్ చాప భవాని శ్రీనివాస్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## చంద్రగ్రహణం సందర్భముగా శ్రీముఖ లింగేశ్వర స్వామి



**జలుమూరు, మార్చి 3 మేజర్ న్యూస్** :దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయం మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు చంద్రగ్రహణం సందర్భముగా మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో టి ఏడుకొండలు పేర్కొన్నారు. మరల అదే రోజు రాత్రి 7:30 గంటలకు దేవాలయం సంప్రోక్షణ చేయబడుతుందని తెలిపారు. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయమును మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం యధావిధిగా ఆలయమును తెరిస్తామని ఈవో పేర్కొన్నారు. కావున భక్తులు గమనించవలసిందిగా పేర్కొన్నారు

## ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీ



**నరసన్నపేట మార్చి 3 మేజర్ న్యూస్ :** నరసన్నపేట పట్టణంలోని టీవీఆర్ షాపింగ్ మాల్ ఎదురుగా ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలు పాలయ్యారు. శ్రీ లక్ష్మి శ్రీనివాస డాక్టర్ ప్లాజా నుండి రోడ్డు క్రాస్ చేస్తుండగా శ్రీకాకుళం నుండి ఇచ్ఛాపురం వెళ్తున్న ఆర్టీసీ బస్ కి ద్విచక్ర వాహనం గుద్దుకున్నట్లు స్థానికుల సమాచారం. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరిలో డ్రైవింగ్ చేస్తూ ఉన్నవారికి చేయికి తలకు బలమైన రక్త గాయం అయినది. శ్రీకాకుళం రిమ్స్ కి అంబులెన్స్ ద్వారా తీసుకెళ్లడం అయింది. వెనుక కూర్చున్న వ్యక్తి శ్రీ లక్ష్మి శ్రీనివాస డాక్టర్ ప్లాజా హాస్పిటల్ లో ప్రధమ చికిత్స అందిచడం జరిగింది. ప్రమాదంలో గాయపడ్డ వారు గంగు రాంజీ (18). అల్లాడ గ్రామం. జలుమూరు మండలం వెనుక కూర్చున వ్యక్తి రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అతని పేరు గొద్దు భాస్కరరావు (28 )రామయ్య వలస గ్రామం జలుమూరు మండలానికి చెందినవారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**కోటబొమ్మాళి, మార్చి 3, మేజర్ న్యూస్:** ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాకుళంకు చెందిన మెడీకవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కోటి, డాక్టర్ శిరీష లు కోరారు. 8వ జన ఔషది దివాస్ సందర్భంగా కొత్తపేటలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ సుమారు 50 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి మెడీకవర్ ఆసుపత్రికి రావాలని వైద్యులు సూచించారు. ఆసుపత్రిలో కూడా ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం 1 గంటవరకు ఈ శిభిరం కొనసాగింది. పరిసర గ్రామ ప్రజలైన కొత్తపేట, కోటబొమ్మాళి, కిష్టుపురం, జర్జంగి, పాకివలస తదితర గ్రామాలకు చెందిన వారు ఈ శిభిరానికి హజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ సిబ్బంది ఎం. జాన్సిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశ్వర స్వామి సేవలో కృష్ణ చైతన్య



**పోలాకి మార్చి 3 మేజర్ న్యూస్** :పోలాకి మండలం పిరియాగ్రహం గ్రామంలో లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ఆయనతోపాటు ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, మాజీ ~వీజ చైర్మన్ దుంపల భాస్కరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చింతు రామకృష్ణ మండల బూత్ కమిటీ అధ్యక్షులు చింతాడ ఉమా మహేశ్వరరావు, మండల ఉప అధ్యక్షులు సుంకరి రాంబాబు, ఎంపిటిసి పైల మల్లేష్,చింతాడ సోమేష్, ఉంగటి వాసు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాకుళం నగరానికి మరో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్



**- రూ. 2.60 కోట్లతో నూతన సబ్‌స్టేషన్ మంజూరు- ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం మార్చి 3 మేజర్ న్యూస్:**శ్రీకాకుళం నగర ప్రజల విద్యుత్ కష్టాలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా స్థానిక శాసనసభ్యులు శ్రీ గొండు శంకర్ చేసిన కృషి ఫలించింది. నగరంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, వేసవిలో ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ఆయన సంకల్పం మేరకు అరసవల్లి సెక్షన్ పరిధిలోని మహాలక్ష్మి నగర్ కాలనీలో నూతనంగా 33/11ఖ౦ అవుట్-డోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఞాజ్ఞూణజూ) అధికారుల నుండి తాజాగా పరిపాలనా అనుమతులు లభించాయి. ఇందుకు సంబంధించి రూ. 2,60,39,214 (సుమారు రూ. 2.60 కోట్లు) తో అంచనాలను ఆమోదించారు.ప్రస్తుతం శ్రీకాకుళం టౌన్‌లో వేసవి కాలంలో విద్యుత్ గరిష్ట డిమాండ్ 30 మెగావాట్లకు చేరుకుంటోంది. దీనివల్ల ప్రస్తుతం ఉన్న అరసవల్లి 33/11ఖ౦ సబ్‌స్టేషన్ మరియు జీటీ రోడ్ ఇండోర్ సబ్‌స్టేషన్‌ల పై తీవ్రమైన భారం పడుతోంది. లోడ్ పెరిగినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడంతో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితిని ముందుగానే గమనించిన ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్, విద్యుత్ శాఖ అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించి, నూతన సబ్‌స్టేషన్ ఆవశ్యకతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించారు. మహాలక్ష్మి నగర్ కాలనీలో 1ఇ5 వీవాా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యంతో నిర్మించనున్న ఈ సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి మహాలక్ష్మి నగర్ కాలనీ, కళింగ రోడ్, అఫీషియల్ కాలనీలకు మూడు కొత్త 11ఖ౦ ఫీడర్లను కూడా ఏర్పాటు చేయనున్నారు.ఈ నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే అరసవల్లి, జీటీ రోడ్ సబ్‌స్టేషన్లపై భారం గణనీయంగా తగ్గుతుంది. రానున్న వేసవిలో లో-వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ కోతలు లేకుండా ఆయా ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుతుంది. శ్రీకాకుళం నియోజకవర్గ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే గొండు శంకర్ స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారికి, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారికి, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ.




**శ్రీకాకుళం, మార్చి 03 మేజర్ న్యూస్ :** మార్చి 8 తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, మహిళా దినోత్సవ వారోత్సవాలు భాగంగా జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు మంగళవారం శ్రీకాకుళం మహిళా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ , ఇన్స్పెక్టర్ నారిమణి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ వారు సౌజన్యం తో నిర్వహించిన ఈ రక్త దానం శిబిరానికి శ్రీకాకుళం సబ్‌డివిజన్ అధికారి (డీఎస్పీ) వివేకానంద గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీ వివేకానంద మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని, అవసరమైన సమయంలో ఒక యూనిట్ రక్తం ఒకరి ప్రాణాన్ని కాపాడగలదని పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మరిన్ని అవగాహన, వ్యాస రచనలు, మహిళ భద్రత, సాధికారత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్–ఇన్స్పెక్టర్లు చంద్రకళ, లావణ్య, వన్ స్టాప్ సెంటర్ పారామెడికల్ స్టాఫ్ స్రవంతి, ఎస్ఎస్ జ్యూలర్స్ యాజమాన్యం మరియు సిబ్బంది, స్వచ్ఛంద సేవా ప్రతినిధులు, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.రక్తదానం చేసిన వారందరికీ ప్రశంసాపత్రాలు మరియు స్వచ్ఛంద సేవా పతకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నటుకుల మోహన్ రావు, ఇతర ప్రతినిధులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడక లో అక్రమంగా నిర్మిస్తున్న ఇల్లును ఆపాలీ



**అచ్చుతాపురం మార్ట్ 3 మేజర్ న్యూస్:**పూడిమడక గ్రామస్తులు స్థానిక ఎం.పి.డి.ఒ. కి పోలీస్ స్టేషన్ ముందు నిరాశను తెలిపి వారికి వెంట పత్రాలు అందజేశారు. 1వ వార్డు మెంబరు శ్రీమతి మాతా లోవ లక్ష్మి 2వ వార్డు మెంబరు పొన్నమళ్ళ కొండబాబు ఇరువురు మీకు విన్నవించుకునే అంశము.గ్రామ సచివాలయం నుండి పాత రామాలయం వరకు రెండు, మూడు దఫాలుగా జనరల్ బాడీ సమావేశంలో 8 అడుగుల రోడ్డు మరియు డ్రైనేజి నిర్మాణము చేయుటకు తీర్మాణం చేయడం జరిగింది. ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని పక్కా స్లాబ్ ఇల్లు నిర్మించుటకు పంచాయితీ వారి నుండి ఏ విధమైన అనుమతులు లేకుండా నిర్మాణం పనులు చేపట్టారు. 1, 2 వార్డులు మెంబర్లుగా మేము పంచాయితీ సర్పంచ్ కి, పంచాయితీ సెక్రటరీకి తెలియజేయగా, వారు వెంటనే స్పందించి నిర్మాణం చేసేవారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ వారు ఆ నోటిసుకు స్పందించకుండా వారు పనులు జరుపుకుంటున్నారు. వారు పని ఆపక పోవడం వలన పొన్నమళ్ళ కొండబాబు అను (2వ వార్డు మెంబరు) నేను 22-12-2025వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్కి ఫిర్యాదు చేయడం జరిగినది. ఫిర్యాదు చేసిన సుమారు 30 రోజులు తరువాత సెక్రటరీ గారు నాకు ఫోన్ చేసి మీరు పెట్టిన ఫిర్యాదుకు మేము స్పందించి పరిశీలించడం జరిగింది. మీకు వాట్సప్ ద్వారా మెసేజ్ పాస్చేస్తామని చెప్పినారు. మార్చ్ 02, 03 తేదీలలో ఇంకనూ పనులు జరుగుచున్నవి.కావున శ్రీవారు పై విషయాలన్ని పరిశీలించి ఈ పనులు నిలుపుదల చేయవలసిందిగా 1వ వార్డు, 2వ వార్డు మెంబర్లుకు మేము మిమ్మల్ని కోరుకుంటున్నాము. మాకు సకాలయంలో న్యాయం జరగకపోతే 1వ వార్డు 2వ వార్డు మరియు గ్రామస్తులందరం కలిసి సచివాలయం ముందు “నిరాహారదీక్ష” చేయుటకు నిర్ణయించుకున్నాము. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కురుమడక గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## దోహాలో చిక్కుకున్న నరసన్నపేట వాసి



**నరసన్నపేట మార్చి 3 మేజర్ న్యూస్ :** నరసన్నపేట సూరజ్ నగర్ కు చెందిన బంకుపల్లి సంజనా చందు, కతర్ దేశంలోని దోహా ఎయిర్ వేస్ లో పనిచేస్తున్నారు. ఉద్యోగానికి రాజీనామా చేసి స్వదేశానికి వచ్చేందుకు బయలుదేరుతున్న సమయంలో ఇరాన్ అమెరికా యుద్ధం వల్ల ప్రయాణానికి ఆటంకం ఏర్పడింది. దోహా సమీపంలో బాంబుల వర్షం కురుస్తుందని ప్రయాణానికి ఎటువంటి అవకాశము లేకుండా పోయిందని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుమార్తె ఆ ప్రాంతంలో నిద్రలేని రాత్రులను గడుపుతుందని, కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సంజనా తండ్రి బంకుపల్లి చంద్రశేఖర రావు, తల్లి బంకుపల్లి సుమబాల తమ కుమార్తె పుట్టినరోజు ఐదవ తేదీ నాటికి ఇంటికి చేరుకునేందుకు అని ప్రయత్నాలు చేసిందని తీరా బయలుదేరే సమయానికి యుద్ధం వల్ల స్వదేశానికి చేరుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం




**-- నిరుద్యోగ సమస్యలపై మౌనం ఎందుకు?**

**- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.**

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొజ్జాడ యుగంధర్.**

**నరసన్నపేట మార్చి 3 మేజర్ న్యూస్ :**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని వారికి ఇచ్చిన హామీలను అమలుపరచాలని స్థానిక నరసన్నపేట మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొజ్జడ యుంగంధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలు తక్షణ పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం వారిని మోసం చేస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత భవిష్యత్తు చీకట్లోకి నెట్టబడుతున్నప్పటికీ, ప్రభుత్వం నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యలపై ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత ఆత్మవిశ్వాసం దెబ్బతింటున్నా, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, పారదర్శక నియామక విధానం వంటి అంశాలు పూర్తిగా విస్మరించబడినట్లు స్పష్టమవుతోందని వారు తెలిపారు. ప్రభుత్వ విధానాలు యువతను ఆశాభంగానికి గురిచేస్తూ, ఉద్యోగార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ మాట్లాడుతూరాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేసి పారదర్శకంగా నియామక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేసారు నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.నిరుద్యోగ యువత జీవితాలతో రాజకీయ చదరంగం ఆడే ప్రయత్నం చేస్తే, అదే యువత మీ రాజకీయ అస్తిత్వానికి సమాధి కడుతుందని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు = అరవింద్, చీ సాంబశివరాజు, వై. వేణు, భాస్కర్, వాసు, రాము తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆఫీస్ బేరర్ సమావేశం




**శ్రీకాకుళం మార్చి 3 మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా యుటిఎఫ్ ఆఫీస్ బ్యారేర్స్ సమావేశం యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రణభేరి 2.ా పేరుతో విజయవాడలో ధర్నా చౌక్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 16 వేల మంది యు టి ఎఫ్ కార్యకర్తలతో చేసిన ధర్నా కార్యక్రమం వలన ప్రభుత్వం లో కదలిక లేదు కానీ జేఏసీ లో కదలిక వచ్చింది అని రణభేరి 3.ా ద్వారా ప్రభుత్వం ను కదిలించే విధంగా అందరూ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రస్తుతం మనముందు ఉన్న తక్షణ కర్తవ్యం ఊరు బడిని బ్రతికించుకోవడమే కనుక ప్రతి యుటిఎఫ్ కార్యకర్త ప్రతిరోజు మీరు పనిచేసే గ్రామంలో డోర్ టూ డోర్ క్యాంపెన్ చేసి ఎన్రోల్మెంట్ పెంచుకోవాలని, సమావేశంలో పాల్గొన్న ప్రతి యుటిఎఫ్ కార్యకర్త మీరు పనిచేసేపాఠశాల గ్రామంలోని పెద్దలను,పేరెంట్స్ ను సర్పంచ్ లను ప్రతి రోజు కలుస్తూ రోల్ పెంచాలని, రణభేరి 3.ా ను జయప్రదం చేయటానికి ఇప్పటి నుండే ప్రణాలిక ప్రకారం ప్రతి మండల శాఖ కార్యకర్తలను సేకరించే పనిలో ఉండాలని, 24 వ తేదీన జరుప తలపెట్టిన నియోజకవర్గ నిరసన ధర్నా కార్యక్రమంను విజయవంతం చేయాలని ప్రతి మండలం లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను నిర్వహించాలని,అలాగే మార్చ్ 14న మహిళా సదస్సు జయప్రదం చేయాలని తీర్మానించారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు లండ బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు కే వైకుంఠ రావు, సహ అధ్యక్షులు వై ఉమా శంకర్ బి ధనలక్ష్మి, కోశాధికారి పి సూర్య ప్రకాష్,జిల్లా కార్యదర్శి హెచ్ అన్నాజి రావు, జి సురేష్,డి ప్రకాశరావు టివి టి భాస్కరరావు, జి నారాయణరావు ఏం మురళి ప్రకాష్ ఎంవి రమణ, బి శంకర్రావు, డి గణపతి ఎస్ జయరాం, బి గౌరీశ్వరరావు, ఎస్ స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు

## పూడిమడకలో విషాదం



**అచ్యుతాపురం :మార్చి 3 మేజర్ న్యూస్:**పూడిమడకలో విషాదం చోటు చేసుకుంది.. సముద్రంలో చేపల వేటకు వెళ్లి రాకాసి అలల బారిన పడి మత్స్యకారుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజాము 5:30నిముషాలకు ఓరుపుల మసేను, మైలపిల్లి బాపు నాయుడు, ఓరుపుల అప్పలరాజు, చోడపల్లి దేవుడు నలుగురు మత్స్యకారులు 3మీ2010 బోర్డును తీసుకొని సముద్రంలోకి వేటకు బయలుదేరారు.. 20 మీటర్ల దూరం వెళ్లేసరికి అలలు ఉధృతి ఎక్కువగా ఉం డడంతో చోడపల్లి దేముడు(41)సముద్రంలో పడిపో యాడు. గమనించిన తోటి మత్స్యకారులు సముద్రంలోకి దూకి దేముడను తెప్పలోకి చేర్చి ఒడ్డుకు తీసుకువచ్చినా ఫలితం లేకపోయింది. దేముడు మృతితో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. దేవుడుకు భార్య రమణమ్మ, కొడుకు దినేష్, కుమార్తె కాసులమ్మ ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

# కొత్త పింఛన్ల హామీ గాలికేనా..?

**- కొత్త పింఛన్ల కోసం అర్హుల ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు..?**

**- కనీసం వెబ్సైట్ కూడా ఓపెన్ చేయని ప్రభుత్వం**

**- సచివాలయాలకు తిరుగుతున్నదరఖాస్తుదారులు...**

**పాతపట్నం మేజర్ న్యూస్: మార్చి 3:**అర్హులకు కొత్త పింఛన్ల ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించింది. బూటకపు హామీలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇంకా కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవడంతో అర్హులకు ఎదురుచూపులు తప్పడం లేదు. గతేడాది అక్టోబర్ 1వ తేదీనుంచి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. కానీ ఇంతవరకు ఒక్క పింఛన్ కూడా ఇవ్వలేదు. కనీసం దరఖాస్తు చేసుకోవడానికి వెబ్సైట్ కూడా తెరవలేదు. దీంతో నియోజకవర్గంలోని పాతపట్నం,మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాల్లో అర్హులైన లబ్ధిదారులు మండిపడుతున్నారు. అర్హుల ఆవేదనఅర్హులైన వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులు కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు. కూటమిప్రభుత్వం పింఛన్ మంజూరుపై ఎలాంటి నిర్ణయంతీసుకోకపోవడంతో గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఇబ్బందులు తప్పడం లేదు.గ్రామ సచివాలయముదరఖాస్తు చేసుకునేందుకు సచివాలయాలకురోజూ పదుల సంఖ్యలో లబ్ధిదారులు వెళు తున్నారు.ప్రభుత్వం వెబ్సైట్ తెరవకపోవడంతో నిరాశతోవెనుదిరుగుతున్నారు. ప్రభుత్వం నుంచి సమాచారం లేదని సచివాలయ సిబ్బంది చెబుతున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వంలో పక్కాగా..గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పక్కాగా పింఛన్లు అందించేవారు. రాజకీయ పార్టీలతో సంబంధంలేకుండా వలంటీర్లు దరఖాస్తు పూర్తి చేసి, సచివాలయాల్లో ఇస్తే పింఛన్లు మంజూరయ్యేవి. ఈ ప్రక్రియనిరంతరం కొనసాగింది. కానీ నేడు ఆ పరిస్థితిలేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం




వెబ్సైట్ను పూర్తిగా నిలిపివేసింది. దీంతో కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు సచివాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.పింఛన్ల హామీ గాలికేనా..?కూటమి ప్రభుత్వం విఫలంఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలోప్రభుత్వంపూర్తిగా విఫలమైంది.ప్రభుత్వం ఏర్పడి 20 నెలలైనా హామీలను నెరవేర్చలేదు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఇప్పటివరకు వెబ్సైట్ ఓపెన్ అవ్వలేదు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు వలంటీర్లే ఇంటి వద్దకు వెళ్లి దరఖాస్తు చేయించేవారు. ఇప్పుడు కనీసం వెబ్సైట్ ఓపెన్ చేయటం లేదు. కొత్త పింఛన్ల దరఖాస్తుకోసం ప్రభుత్వం నుంచివెబ్సైట్ ఓపెన్ కాలేదు.ఇప్పటికే సచివాలయాలకు దరఖాస్తులు వస్తున్నాయి. మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తామని కూటమినాయకులు హామీ ఇచ్చారు. కానీ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లోనూ దీనికోసం నిధులు కేటాయించలేదు. దీంతో హామీ గాలికి వదిలేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.

## అంగన్వాడీలపై అక్రమ అరెస్టులను ఖండించండి,




**- సిఐటియు కి. సోమ నాయుడు**

**అచ్చుతాపురం మార్చ్ 3 మేజర్ న్యూస్:**అంగన్వాడి సమస్యలపై నిన్న చలో విజయవాడ వెళ్లిన అంగన్వాడి టీచర్లు ,ఆయాలు శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిపై ఈరోజు తెల్లవారుజామున 5 గంటలకు టెంట్లు లాగి బ్యానర్లు చింపి అంగన్వాడీ టీచర్లు ,ఆయాలపై నిర్బంధం ప్రయోగించి అక్రమ అరెస్టులకు పాల్పడింది దీనిని నిరసిస్తూ ఈరోజు అచ్యుతాపురం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నుంచి ర్యాలీగా వెళ్లి నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోము నాయుడు , అచ్చుతాపురం అంగనవాడి హెల్పర్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి పి నారాయణమ్మ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 42 రోజులు అంగన్వాడీలు సమ్మె చేసిన సందర్భంగా స్వయంగా లోకేష్ టెంట్ దగ్గరకు వచ్చి మేము అధికారంలోకి వస్తే వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాల దగ్గర పడుతున్న నేటికీ పరిష్కరించలేదని గతంలో ఇచ్చిన హామీను వెంటనే అమలు చేసి అంగన్వాడీ టీచర్లు ఆయాలకు వేతనాల పెంచాలని మహిళలను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని వెంటనే అరెస్టు చేసిన వారిని విడుదల చేసి మా న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ వరలక్ష్మి, ఎం కృప, జె పద్మ, ఎం అంబిక, ఆర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పంచదార్ల ఎసైడ్ రైతులకు తహసీల్దార్ ఇచ్చిన ఆర్డర్ తిరిగి తీసుకోవాలి

**- ఆ భూములు దళిత కుటుంబాలకు చెందాలి అంటూ నిరాశన వ్యక్తం చేస్తున్న దళిత కుటుంబాలు**

**- దళితుల భూముల జోలికి వస్తే తడాఖా చూపిస్తాం- పంచదార్లలో దీక్షా శిబిరం వద్ద నిరసన తెలియజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ - పంచదార్లలో దళితుల సమస్యను మాజీ సీఎం వై.ఎస్.జగన్ దృష్టికి తీసుకెళతా- మాజీ ఎమ్మెల్సీ, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్రావు**



**అచ్చుతాపురం రాంబిల్లి.. మార్చ్ 3 మేజర్ న్యూస్:**దళితుల ఓట్లతో గద్దెనెక్కి ఆదే దళితుల భూములను బెదిరించి లాక్కొంటామంటే మా తడాఖా చూపిస్తామంటూ మాజీ ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్రావు హెచ్చరించారు. పంచదార్ల గ్రామంలో దళితుల భూముల్లోకి పొలిటికల్ బ్రోకర్లు, అధికారులు ఎవరైనా వచ్చి బెదిరిస్తే రాష్ట్రంలో ఉన్న దళిత సంఘా లన్నీ ఏకమై కూటమి ప్రభుత్వానికి, అధికారులకు తగిన బుద్ధి చెబుతామన్నారు. సోమవారం అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పంచదార్లలో దీక్ష చేపడు తున్న దళితులకు మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్రావు మద్దతు తెలిపారు. కూటమి ప్రభుత్వం తీరుపై నిరసనగా నెల రోజులుగా చేపడుతున్న దీక్షా శిబిరం వద్దకు వెళ్లి వారికి ధైర్యాన్ని నింపారు. వారి పోరాటాన్ని మాజీ సీఎం వై.ఎస్. జగన్ మోహన్రెడ్డి దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో జిల్లా మెజిస్ట్రేట్గా ఉన్న కలెక్టర్ నుంచి తహసీల్దార్ వరకూ అందరూ దళితుల భూములను లాక్కోవడంలో పాపం పంచుకున్నారని, వీరిని వెనకుండి నడిపిం చేది స్థానిక జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్కు మార్, కూటమి నేతలు అని అన్నారు. పంచదార్ల గ్రామంలో ఉన్న ఈ దళితులు సాగు చేసుకునే భూము లను లాక్కొనేందుకు వారికి తెలియకుండానే నకిలీ నోటీసులు పంపించి వారి భూములను కొట్టేసేందుకు కూటమి ప్రజాప్రతినిధులతో కలిసి కుట్రకు తెరలేపా రన్నారు. పంచదార్లలో దళితులకు న్యాయం చేయడా నికి వైఎస్సార్సీపీ లీగల్ సెల్ తో చర్చించి న్యాయ సహాయం అందజేస్తామన్నారు. 50 ఏళ్ల క్రితం పేద దళితలకు ఇచ్చిన భూములను కూటమి ప్రభుత్వం లాక్కోవాలని చూస్తే పార్టీలకతీతంగా ప్రజాసం ఘాలు, దళిత సంఘాలతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎసీ సెల్ అధ్యక్షుడు పాలిసెట్టి సురేష్జ, వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దండు జ్ఞానదీప్, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు సింహాద్రి శ్రీనివాస రావు,వైఎస్సార్సీపీ జిల్లా నాయకులు సుజాత, శిరీష శ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, దివ్యాంగుల విభాగ యలమంచిలి నియోజకవర్గ అధ్యక్షుడు రేబాక రాము, ఉప్పులూరి నాయుడు, కిశోర్ రాజు, బుడబం డి అప్పారావు. గూటాల నాగ అప్పలరాజు, ధారపాటి అబ్బం, బుడబండి రమేష్, చరపల్లి లోవరాజు, వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ నేత ఐడీ బాబు, సురేష్ పాల్గొన్నారు.

## ఖాళీ పాలెంలో మూడు ఆలయాల్లో హూశీడీలు ఒక ఆటో చోరీ





**అచ్చుతాపురం మార్చ్ 3 మేజర్ న్యూస్:**మండలంలో ఖాళీ పాలెం గ్రామంలో సోమవారం రాత్రి గ్రామంలో ఉన్న దుర్గమ్మ తల్లి గుడిలో అభయాంజనేయ స్వామి గుడి, మోదిగుండమ్మ తల్లి తల్లి గుడిలో ఒకేరోజు మూడు గుడిలో హూశీడీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించి వెళ్లిపోయారని సుమారుగా ఉండిల్లో 30 వేల వరకు ఉండొచ్చని గ్రామ సర్పంచ్ పీలా నర్సింగరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పీలా తులసి రామ్ తెలిపారు ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచమని అన్నారు సోమవారం రాత్రి హుండీలో ఉన్న డబ్బులతో పాటు స్థానిక ఆటో డ్రైవర్ బుద్ధి రెడ్డి శ్రీను అనే ఆటో డ్రైవర్ ది ఆటో కూడా దొంగలించారని ఆటో ఓనర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు ఆటో డ్రైవర్ కు ముగ్గురు ఆడపిల్లలు కలిగియున్నారు ఆ కుటుంబం అంతా ఆటో పైన ఆధారపడి బ్రతుకుచున్నాడు మండలంలో రోజురోజుకు దొంగతనాలు పెరుగుతున్న సంబంధించిన అధికారులు మాత్రం శ్రద్ధ చూపించట్లేదు అని అంటున్నారు అలాగే మండలంలో పేరుగాంచిన శ్రీ శ్రీ శ్రీ చౌడమంబిక అమ్మవారి ఆలయంలో గత సుమారుగా 6 నెల క్రితం వెండి కత్తి దొంగలో దొంగలించారు దాని విలువ సుమారుగా ఐదు లక్షలు వరకు ఉంటుందని గ్రామస్తులు చెపుతున్నారు . ఇప్పుడు వరకు దీనిపై ఎలాంటి సమాచారం అందలేదని ఆలయ కమిటీ సభ్యులు వాపోతున్నారు మండలంలో రోజురోజుకు పె రుతున్న దొంగతనాలు ఈ దొంగతనాలు జరగడానికి కారణం పోలీసులు మౌనమా దొంగలు ధైర్యమా అంటున్నా మండల ప్రజలు ఇకనైనా సంబంధించిన అధికారులు ముందు ముందుకు ఇటువంటి దొంగతనాలు జరక్కుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటారని ప్రజలు కోరుకుంటున్నాను

## నర్సీపట్నం కోర్టు భవన విస్తరణకు రూ. 3.09 కోట్ల

**- స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషితో పనులకు గ్రీన్ సిగ్నల్**



**నర్సీపట్నం మార్చి 3 మేజర్ న్యూస్:**నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా న్యాయ వ్యవస్థ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం భారీ నిధులను మంజూరు చేసింది. నర్సీపట్నంలోని సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు భవనంపై రెండో అంతస్తు నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం రూ. 3,09,00,000 (మూడు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు) కేటాయిస్తూ జీవో నంబర్ 1889ను విడుదల చేసింది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ చూపి, ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరపడం ద్వారా ఈ నిధుల మంజూరు సాధ్యమైంది. కోర్టు భవన విస్తరణ ద్వారా న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు కక్షిదారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి స్థానిక న్యాయవాద సంఘం మరియు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిలారు వద్ద గ్యాస్ లీక్ వల్ల గూడ్స్ రైలు నిలిపివేత



**జలుమూరు, మార్చి 3 మేజర్ న్యూస్** :మండలంలోని తిలారు రైల్వే స్టేషన్ వద్ద విశాఖపట్నం నుండి ఖుర్దా వెళ్లే గూడ్స్ రైలు గ్యాస్ లీక్ వలన రైలును నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని ఉర్లం (బతీశ్రీఖఎ) రైల్వే స్టేషన్ అధికారులు గుర్తించగా తిలారు రైల్వే స్టేషన్ వద్ద గ్యాస్ లీకును అదుపు చేసినట్లు తెలిపారు. ఎవరికి ఎటువంటి అపాయము జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ విషయం మంగళవారం జరిగినది.

## ఈనెల 31వ తేదీ లోపున మున్సిపల్ పన్నులు



**- కమిషనర్ సురేంద్ర**

**నర్సీపట్నం మార్చి 3 మేజర్ న్యూస్:** 2025-2026 సంవత్సరం నకు సంబందించిన ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు చెల్లించుటకు ఈ నెల 31 ఆఖరు తేది. ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్సు ఫీజులు, డిస్ ప్లే డివైస్ ఫీజులు, అనధికార ఆక్రమణ పన్నులను పురపాలక సంఘం కార్యాలయం నందు గాని సచివాలయం నందు గాని ఆన్ లైన్ ద్వారా గాని చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర కోరారు. ఈ కౌంటర్లు ఉదయం 8:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు నిరంతరం పనిచేయబడును. సెలవు రోజులతో సహ అన్నీ రోజులు ఈ నెల 31వ తేదీ వరకు కలెక్షన్ కౌంటర్లు పనిచేయును.

## మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన



**- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.**

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్**

**నర్సీపట్నం మార్చి 3 మేజర్ న్యూస్:** మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా, అనకాపల్లి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మరియు డీఎస్పీ, నర్సీపట్నం వారు ఆదేశాల మేరకు, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ మరియు ఎస్.ఐ. ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని శివపురం ఎస్.టి. బాలికల వసతి గృహంలో మహిళల భద్రత మరియు సాధికారతపై పోలీస్--ప్రజల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ మాట్లాడుతూ మహిళా విద్యార్థినులకు డయల్ 112 అత్యవసర సేవలు, షీ టీమ్స్, శక్తి యాప్ మరియు మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై సరళమైన అవగాహన కల్పించామన్నారు. ఎలాంటి వేధింపులు లేదా సమస్యలు ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## ఏపీ జె ఏ సి కో చైర్మన్ గా డి గోపినాథ్ నియామకం



**అనకాపల్లి మార్చి 3 మేజర్ న్యూస్:** ఏపీ జె ఏ సి కో చైర్మన్ గా నియమితులైన అనకాపల్లి పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డి గోపినాథ్ ను నియమించారు. రాష్ట్ర నాయకులుగా ఎన్నిక కాబడిన డిజి నాథ్ ను ఉపాధ్యాయ బృందం కలిసి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మండలం అద్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎ వరహాలనాయుడు , జి వి రమేష్, మరియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె వి రమణ. పి ఆర్ టి యు మండల యూనిట్. సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన డి ఎ బకాయిలు, ఐ ఆర్ ప్రకటన, పి ఆర్ సి ప్రకటన మరియు ఇతర సమస్యలు కోసం పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అంగన్వాడీల హెచ్చరిక



**రావికమతం మార్చి 3 మేజర్ న్యూస్:** అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అంగన్వాడీలు హెచ్చరించారు. విజయవాడ ధర్నా చౌక్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న అంగనవాడిల అరెస్టుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రతినిధి వజ్రపు సత్యవతి మాట్లాడుతూ ఎన్నికల హామీ అమలు చేయాలని అడిగినందుకు అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. ఈ అక్రమ అరెస్టులతో అంగన్వాడిలు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసే వరకు ఆందోళనకు వెనకడుగు వేయవద్దని సూచించారు

## ఆకట్టుకున్న లేగ దూడల ప్రదర్శన



**రోలుగుంట ( రావికమతం) మార్చి 3 మేజర్ న్యూస్:** రోలుగుంట మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన లేగ దూడల ప్రదర్శన రైతులను విశేషంగా ఆకట్టుకుంది. పశువైద్యాధికారి నూకేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఉప సంచాలకులు డా.చంద్రశేఖర్ ,జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ సజ్జ శ్రీనివాసరావు నోడల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య ప్రారంభించారు,. . ఈ ప్రదర్శనకు జెర్సీ, హెచ్ఎఫ్, ముర్ర, ఒంగోలు, గిర్ వంటి వివిధ జాతులకు చెందిన 122 పెయ్యలను పాడి రైతులు తీసుకొచ్చారు.ఆడపెయ్యల పుట్టించే వీర్యనాళికల తో పుట్టిన రెండు పెయ్యలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. దేశవాళీ జాతి గిర్ పెయ్య ఆకట్టుకుంది. అధిక పాల ఉత్పత్తికి సంకరజాతి పెయ్యలు పెంపకంపై రైతులు ముందుకు రావాలని వైద్యాధికారులు రైతులకు సూచించారు. ఆడ పెయ్యల కృత్రిమ గర్భవతి వీర్య నాలికలపై రైతులకు వైద్యాధికారి నూకేష్ అవగాహన కల్పించారు.చెట్టుపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ పుష్ప లేగదూడల పెంపకం, యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ప్రదర్శన లో పాల్గొన్న లేగ దూడ లు బలవర్ధక మందులు, నట్టల నివారణ మందు, మినరల్ మిక్సర్ ఉచితంగా అందజేశారు. లేగ దూడల ప్రదర్శనలో ముర్రా జాతి పెయ్య ఉత్తమమైనదిగా ఎంపికైంది

## అంగన్వాడీలు సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి



**- దేవరాపల్లిలో ఆందోళనకు దిగిన అంగన్వాడి కార్యకర్తలు**

**దేవరాపల్లి, మార్చి 3, మేజర్ న్యూస్ :** అంగన్వాడిలు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు ఆందోళనకు దిగారు. విజయవాడ ధర్నా చౌక్ వద్ద శాంతియుత నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలను చర్చలకు పిలుస్తున్నామని చెప్పి ఐదు గంటలకు అంగన్వాడి టీచర్ల అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యనని సిఐటియు మండల కన్వీనర్ బి.టి. దొర పేర్కొన్నారు. మంగళవారం దేవరాపల్లిలో అంగన్వాడీలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉండే అంగన్వాడి అందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గత ప్రభుత్వ హయాంలో ధర్నాలు చేస్తున్నప్పుడు అంగన్వాడీ టీచర్ల టెంట్ వద్దకు వచ్చి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలకు కనీస వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న మా సమస్యలు పరిష్కారం చేయాలని అంగన్వాడీలు శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ అరెస్టులతో అంగన్వాడి టీచర్లు భయపెట్టలేరని మా సమస్యలు పరిష్కారం చేయకపోతే మరింతగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, దేవుడమ్మ, లీలా, సన్యాసమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పీఎం విశ్వకర్మ ఎగ్జిబిషన్ కమ్ ట్రేడ్ ఫెయిర్.



**ఎస్ఆర్ శంకరన్ మీటింగ్ హాల్లో మూడు రోజుల నిర్వహణ.- ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ అప్పికొండ.**

**అనకాపల్లి, మార్చి 3, మేజర్ న్యూస్:** పట్టణంలోని లక్ష్మీదేవి పేట ప్రాంతంలోని గుండాల జంక్షన్లో గల ఎస్ఆర్ శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్ నందు ఈ నెల నాలుగు, ఐదు, ఆరు తేదీల్లో భారత ప్రభుత్వం ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ విశాఖపట్నం కార్యాలయం ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ ఎగ్జిబిషన్ కమ్ ట్రేడ్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించనున్నామని విశాఖపట్నం ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ అప్పికొండ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 09.30 నుండి రాత్రి 8.30 వరకు నిర్వహించు ఈ కార్యక్రమంలో 50 కంటే ఎక్కువ స్టాళ్లతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో విశ్వకర్మ కళాకారుల ఉత్పత్తులు, కార్యకలాపాలను ప్రదర్శించనున్నారు. వడ్రంగి, స్వర్ణకారుడు, శిల్పి, ధోబీ, బొమ్మలు, బొమ్మల తయారీదారు, కుమ్మరి, కమ్మరి, పనిముట్ల తయారీదారు, తాళాల తయారీదారు, మేస్త్రీ, చెప్పుల తయారీదారు, గంపలు / చాపలు / చీపుర్లు తయారు చేసే వారు (మేదరి), కొబ్బరి పీచు నేతకారుడు, క్షురకుడు పూల దండల తయారీదారు, పడవ తయారీదారు, చేపల వలల తయారీదారు వంటి వివిధ వృత్తులకు చెందిన కళాకారులు ఇందులో పాల్గొనాలని కోరారు. మార్కెటింగ్ ఁ వ్యాపార అవకాశాలు, విశ్వకర్మ హస్తకళల ఉత్పత్తుల తయారీదారులు/ చేతివృత్తులవారితో ప్రత్యక్ష సంభాషణ, హస్తకళల ఉత్పత్తులను కొనడం / అమ్మడం /మార్కెట్ చేయడం, సాధారణ ప్రజలకు / సందర్శకులకు /ఎంఎస్ఎంఈలకు /చేతివృత్తులవారికి ప్రవేశం ఉచితమని ఆయన తెలియజేశారు.

## అంతర్జాతీయ మహిళా ఉత్సవాలులో భాగంగా మెడికల్ క్యాంపు



**అచ్చుతాపురం మార్చ్ 3 మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లాలో ఎస్పీ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఫిబ్రవరి 28 నుంచి మార్చ్ 8వ తేదీ వరకు జరుగుతాయని స్థానిక మహిళ ఎస్సై కోన పోషణ గౌరీ తెలిపారు దీనిలో భాగంగా మార్చి 2వ తేదీ అచ్చుత డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు దీనిలో భాగంగా విద్యార్థినిలకు ఎలక్ట్రిషన్ ఎస్సై రైటింగ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశామన్నారు అలాగే మంగళవారం అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఈ యొక్క మెడికల్ క్యాంపులో రోగులకు ఉచితంగా వైద్య అందించి మందులు పంపిణీ చేశామన్నారు కార్యక్రమం ఈనెల ఎనిమిదో తారీకు వరకు జరుగుతుందని స్థానిక ఎస్సై కోన పోషణ గౌరీ తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మహిళా శక్తికి వందనం

**- జిల్లాలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.**



**అనకాపల్లి, మార్చి 03, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారత, ఆరోగ్యం, సామాజిక బాధ్యతపై ప్రత్యేక కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ప్రజల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. నక్కపల్లిలో నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ మురళి, ఎస్సైలు సన్నీ బాబు, సాహిబా అంజుమ్, రాహుల్ లాపరోస్కోపీ హాస్పిటల్ (తుని), మదర్ బ్లడ్ సెంటర్ సహకారంతో భారీ రక్తదాన శిబిరం, ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. నర్సీపట్నం పట్టణం పరిధిలో నర్సీపట్నం టౌన్ ఇన్‌స్పెక్టర్ గఫూర్, ఎస్సై ఉమామహేశ్వరరావు ఎస్సీ బాలికల హాస్టల్‌లో మహిళా భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనకాపల్లి టౌన్ పరిధిలోని డీఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హాస్పిటల్ వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో పెద్ద సంఖ్యలో మహిళా సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయ మహిళ పోలీసులు పాల్గొన్నారు. యలమంచిలిలో యలమంచిలి సీహెచ్సీ వద్ద టౌన్, రూరల్ ఎస్సైలు సావిత్రి, ఉపేంద్ర ఆధ్వర్యంలో మహిళా సిబ్బందికి, ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అచ్యుతాపురంలో పవన్ సాయి హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో అచ్యుతాపురం పోలీస్ స్టేషన్‌లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో డబ్ల్యూ.ఎస్సై పోషణ గౌరి పాల్గొన్నారు. కోటవురట్లలో కోటవురట్ల సీహెచ్సీ వద్ద ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందికి, ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ?జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ?"సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిది. మహిళల భద్రత, ఆరోగ్యమే లక్ష్యంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కేవలం రక్షణ కల్పించడమే కాకుండా, వారి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో వారిని భాగస్వామ్యం చేయడం అభినందనీయం. మహిళా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు సేవా దృక్పథంతో ఈ రక్తదాన శిబిరాల్లో పాల్గొనడం గర్వకారణం. ప్రతి మహిళా శక్తివంతురాలిగా, ఆరోగ్యవంతురాలిగా ఎదగాలన్నదే మా ఆకాంక్ష." అని వివరించారు. ఈ కార్యక్రమాల్లో మహిళా పోలీసులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్త పరీక్షలు చేయించుకోవడంతో పాటు, అవసరమైన వారికి ప్రాణదానం చేసేందుకు రక్తదానం కూడా చేశారని ఆయా ఎస్హెచ్ఓలు తెలియజేశారు.

## శ్రీకాళహస్తిలో స్వామివారిని దర్శించుకున్న పెంటకోట విజయ్



**మునగపాక మార్చి 3 మేజర్ న్యూస్** :చంద్ర గ్రహణం కారణం గా భారతదేశంలో అన్ని దేవాలయాలు మూసి ఉంచబడతాయి.. ఒక శ్రీ కాళహస్తి దేవాలయం మాత్రమే తెరిచి ఉంచుతారు. కావున కాళహస్తి లో ప్రత్యేక శాంతి అభిషేకములు నిర్వహించారు. అందులో భాగంగా మునగపాక మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ కుటుంబం, ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని భగవంతుని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ ప్రార్థించారు,

## శివరామకృష్ణరాజును సన్మానించినయువకులు



**నక్కపల్లి మార్చి 3 మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ మండల తెలుగుయువత అధ్యక్షులుగా ఎన్నికైన మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన కమ్మెళ శివరామకృష్ణంరాజును గ్రామానికి చెందిన యువకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం రాత్రి గ్రామంలో జరిగిన కార్యక్ర మంలో అయినంపూడి రామకృష్ణంరాజు ఆధ్వర్యంలోసన్మానించారు . ఈ సందర్భంగా శివరామకృష్ణంరాజు మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఇటువంటి గొప్ప అవకాశం కల్పించడం పట్ల మండలంలోని యువకులను చైతన్య వంతులను చేసి టిడిపిని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తో పాటు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు, టిడిపి నాయకులు విజయబాబు రాజు, సుధా బ్రదర్స్, వేంపాడు గ్రామ టిడిపి నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరిచర్ల సత్యనారాయణ రాజు, అయినంపూడి విజయ, కె.వి.ఎస్.ఎన్.రాజు, సన్నీ, సతీష్, శివ, సురేంద్ర వర్మ, కృష్ణ, హర్ష, హరీష్ వర్మ, శ్రీహరి తదితరులు ఉన్నారు

## మాకవరపాలెం తహశీల్దార్ వెంకటరమణకు డిప్యూటేషన్



**మాకవరపాలెం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:**మాకవరపాలెం తహశీల్దార్ వెంకటరమణను నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారిగా డిప్యూటేషన్ వేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు తహశీల్దార్ తెలిపారు. పాలనాపరమైన అంశాల్లో భాగంగా తనకు డిప్యూటేషన్ వేసినట్లు చెప్పారు. కాగా నర్సీపట్నం పరిపాలనాధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారికి మాకవరపాలెం తహశీల్దార్ గా నియమించారు.

## పొల్యూషన్ కంట్రోల్ చేయకపోతే ఆందోళన



**మాకవరపాలెం, ఫిబ్రవరి 3, మేజర్న్యూస్** :మాకవరపాలెం మండలంలోని ఆన్ రాక్ కంపెనీ కార్యకలాపాలతో పెరుగుతున్న కాలుష్య సమస్యల నేపథ్యంలో ఆయా గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ ఛైర్మన్ బొంతు రమణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నీటి కాలుష్యంతో తాగునీటి సమస్యలు, ఆరోగ్య ఇబ్బందులు పెరుగుతున్నాయని చెబుతున్నారన్నారు. ఆన్ రాక్ కంపెనీ వెంటనే పొల్యూషన్ కంట్రోల్ చేయాలి. కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టకపోతే కంపెనీపై పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని హెచ్చరించారు. భూములు ఇచ్చిన రైతులకు ఉద్యోగాలు కల్పించకపోవడం ఒకవైపు, ఇప్పుడు కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడటం మరోవైపు అన్యాయమని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించాలని, కాలుష్య నివేదికలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమానికి దిగుతామని ఆయన స్పష్టం చేశారు.

## నేపాల్ పార్లమెంట్ ఎన్నికలు: జ్యోతిష్య విశ్లేషణ

**విశాఖపట్నం,మార్చి 5, మేజర్ న్యూస్,** 2026న నేపాల్ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. నేపాలి కాంగ్రెస్ తరఫున గగన్ థాపా, తరఫున కె.పి. శర్మ ఓలి, అలాగే రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ అధినేత రబీలామిచ్చనే ప్రధాన పోటీలో ఉన్నారు. ఖాట్మండూ మాజీ మేయర్ బాలేన్ షా కూటమి కూడా బరిలో ఉంది. ప్రముఖ అంతరజాతీయ జ్యోతిష్య పండితులు లక్కోజు శివరామ విశ్లేషణ ప్రకారం బాలెన్ షా కూటమికి అనుకూల పవనాలు ఉన్నట్లు తెలిపారు

## తెలుగు సాంప్రదాయ పద్ధతులు అభివృద్ధి పరచాలి



**మునగపాక మార్చి 3 మేజర్ న్యూస్** :ప్రతి ఒక్క విద్యార్థి తెలుగు సంప్రదాయ పద్ధతులు అభివృద్ధి పరచాలని, మీ యొక్క కుటుంబ సభ్యులకు కూడా ఈ పద్ధతులపై అవగాహన కల్పించాలని ఏపీ పాటిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ఎస్ శ్రీలక్ష్మి తెలిపారు, తెలుగు సాంప్రదాయ వస్త్రాధారణలో విద్యార్థులతో ఫు డ్ ఫెస్టివల్ నిర్వహించారు, జాతి ఐక్యతను పెంపొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాల సాంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించుకోవాలని పిలుపునిచ్చారని ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి తెలిపారు, ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు హీ రా లాల్,నాగశ్రీ,జ్యోత్స్న,సౌజన్య, స్కూల్ కమిటీ చైర్మన్ బి శెట్టి జోగి నాయుడు పాల్గొన్నారు

## చేతి బోరు పనిచేయని వస్తువులకు టెండర్లకు ఆహ్వానం

**మునగపాక మార్చి 3 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో పాత చేతి బోరు పనిచేయని వస్తువులకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో ఎం ఉషారాణి తెలిపారు ఈ టెండర్ లో పాల్గొనాలంటే వెయ్యి రూపాయలు డిడి మండల పరిషత్ కార్యాలయానికి అందజేయాలని, ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం 3:30 గంటల లోపు గొడుగు విధించామని, ఆరవ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు సీల్డ్ కొటేషన్లు తెలుస్తామని ఎంపీడీవో ఏం ఉషారాణి తెలిపారు,ఈ టెండర్ ఆక్షన్ లో పాల్గొనే ప్రతి ఒక్కరూ 500/ రూపాయలు ప్రవేశ రుసుముగా చెల్లించాలని అన్నారు, మరిన్ని వివరాల కోసం మండల పరిషత్ సూపర్డెంట్ ఏవో



## అనకాపల్లి తగరంపూడిలో ప్రజా సమస్యల వినతులు



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 3, మేజర్ న్యూస్**:మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో, ప్రారంభోత్సవం లో భాగంగా తగరంపూడిలో స్థానిక అనకాపల్లి నియోజకవర్గ ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పరిష్కారం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

## తాగి వాహనం నడిపినందుకు పది రోజుల జైలు శిక్ష.

**- ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ.**



**అనకాపల్లి, మార్చి 3, మేజర్ న్యూస్:** ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన మల్ల జోగినాయుడు తండ్రీ ఆదిబాబు, వయస్సు 47 సంవత్సరాలు, నాగులపల్లి గ్రామం, మునగపాక మండలం, అనకాపల్లి జిల్లా నివాసి అయిన ఆసామికి అనకాపల్లి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు గౌరవ న్యాయస్థానం మంగళవారం 10 (పది) రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకట నారాయణ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులందరూ మేలుకొని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఈ

## ఏప్రిల్ నెలో మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర కమిటి సమావేశాలు

నక్కపల్లి:ఏప్రిల్ నెలో మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర కమిటి సమావేశాల కు తరిలి రావాలని మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి మహేష్అన్నారు.మంగళవారము నక్కపల్లి మండలం రాజయ్యపేట లో అయన మాట్లాడుతూ శ్రీశైలంలో ఏప్రిల్ 8,9 తేదీల్లో జరిగేటువంటి మత్స్యకార సంక్షేమ సమితి 21వ రాష్ట్ర సర్వసభ్య సమావేశాల కు రావాలని, మత్స్య నారాయణ జయంతి ఘనముగా నిర్వహించాలన్నారు. మండల కమిటీల, గ్రామ కమిటీ లు, సభ్యత్వాలు,పలు విషయాల కోరకు ప్రస్తావన చేసారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు వాసుపల్లి శివ, సిరిపి ల్లీఅప్పలరాజు,కారె ధాగ్రాజు,వాసుపల్లి రాజు, మైలపల్లి ప్రసాద్, పీక్కి లోకనాథం,తండెల అప్పలరాజు, బొంది దార్ల, వాసుపల్లి బంగార్రాజు, వాసుపల్లి వెంకటేష్ పాల్గొన్నారు